# ప్రజాశక్తి

బుధవారం 14 ఫిబ్రవరి 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

# ముగిసిన ఆడుదాం ఆంధ్రా

విజేతలకు ట్రోఫీని అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మంత్రి రోజా

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** గ్రామ స్థాయి నుంచి ప్రారంభించి 47 రోజుల పాటు సాగిన 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు మంగళవారంతో ముగిశాయి. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బాడ్మింటన్ క్రీడల్లో పురుషులు, మహిళల విభాగాల్లో పోటీలు నిర్వహించారు. గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయిల్లో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి విశాఖలో పిఎం.పాలెంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంగళవారం బహుమతులు, ట్రోఫీలను అందజేశారు. బ్యాడ్మింటన్ విజేతలకు రూ.3 లక్షలు, ట్రోఫీ, మిగిలిన అన్ని జట్లకు రూ.5 లక్షల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన 14 మంది క్రీడాకారులను పలు సంస్థలు దత్తత తీసుకున్నాయి.

ప్రధాన వార్త మెయిన్‌లో

బాణసంచా వెలుగుల్లో కాంతులీనిన స్టేడియం

విజేతలకు అందించే ట్రోఫీలు

స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తున్నా...

# బిజెపికి టిడిపి, వైసిపి వత్తాసు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం

**ప్రజాశక్తి- అనకాపల్లి :** విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తున్నా బిజెపి పల్లకి మోయడానికి టిడిపి, వైసిపిలు పోటీపడుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రానికి, ఉత్తరాంధ్రకు బిజెపి ద్రోహం చేస్తుంటే దానిని ప్రతిఘటించాల్సింది పోయి స్వార్ధ రాజకీయాల కోసం ఈ రెండు పార్టీలూ ఆంధ్ర ప్రజలను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రెండు రోజులుగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటిస్తూ ఉత్తరాంధ్రకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన ద్రోహం చేస్తుందంటున్నారు తప్ప రాష్ట్రాన్ని మోసం చేస్తున్న కేంద్రంలోని బిజెపి గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం చూస్తే ఆ పార్టీకి ఎంతలా దాసోహం అయ్యారో అర్థమవుతోందన్నారు. మొన్నటి వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బిజెపి పల్లకి మోస్తే నేడు నారా లోకేష్ బాధ్యత తీసుకున్నారని పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ నేటికీ ప్రయివేటీకరణకు ముందుకెళ్లకుండా కార్మికుల పోరాటాలు ఆపగలగుతున్నాయని వివరించారు. అయినప్పటికీ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా అమ్మి తీరాలని బిజెపి ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. బిఎఫ్-3ని జిందాల్ కంపెనీకి అప్పజెప్పిందని తెలిపారు. అన్యాయంగా స్టీల్‌ప్లాంట్‌ను ముక్కముక్కలుగా అమ్మాలని చూస్తున్న బిజెపిని ఒక్క మాట కూడా అనకుండా వారి ప్రయివేటీకరణ విధానాలను సమర్ధిస్తున్నట్లు మాట్లాడడం సరికాదన్నారు.

ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, ఉత్తరాంధ్ర ప్యాకేజీ, విభజన హామీలు అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యంగా ఉత్తరాంధ్రకు అన్యాయం చేస్తున్న బిజెపిని ప్రశ్నించకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను ప్రజలకు చెప్పాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు.

### బిజెపితో పొత్తు పెట్టుకునే పార్టీలను తిప్పికొట్టండి

వార్త మెయిన్‌లో..

### నేటి నుంచి ప్రభుత్వ ఉద్యోగుల నిరసన

వార్త 8లో..

### జిల్లా కలెక్టర్‌పై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి

వార్త 8లో..

### 25న శ్రీకాకుళంలో మానవ హక్కుల కౌన్సిల్ ఉత్తరాంధ్ర సదస్సు

వార్త 8లో..

# కేంద్రీయ విద్యాలయం మూతకు యత్నాలు

**ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో**

స్టీల్‌ప్లాంట్ స్పాన్సర్ షిప్‌తో 1980వ దశకం నుంచి నడుస్తోన్న సెక్టార్ -1 లోని కేంద్రీయ విద్యాలయాన్ని మూసివేసేందుకు రెండేళ్లుగా యాజమాన్యం విశ్వప్రయత్నాలు చేస్తోంది. తాజాగా ఇలాంటి ప్రతిపాదన వచ్చినట్టు ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో గుర్తింపు సంఘం నుంచి ఎలాంటి స్పందనా కానరావడం లేదు. కేంద్రీయ విద్యాలయంలో సీటు సంపాదించడమంటే మంచి విద్యాభ్యాసానికి బాటలు వేసుకున్నట్టే. అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నడిచే ఈ విద్యాలయానికి కేంద్రం ఎసరు పెడుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. స్టీల్‌ప్లాంట్ సహా ఆ ముద్రతో నడిచే ఏ సంస్థనూ కేంద్రంలోని బిజెపి వదిలేలా కనిపించడం లేదన్న ప్రచారం ఈ ప్రాంతంలో జరుగుతోంది. సుమారు రూ.కోటి ఆర్ఐఎన్ఎల్ వ్యయంతో కేంద్రీయ విద్యాలయాన్ని స్థాపించారు.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైతే కేంద్రంలోని బిజెపి సర్కారు వ్యూహాత్మక అమ్మకానికి పెట్టిందో స్కూల్స్‌పైనా ఇదే విధానం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. కేంద్రీయ విద్యాలయంపై ఇలాంటి ప్రయత్నం రెండేళ్ల క్రితం చేయగా స్టీల్‌ప్లాంట్‌లో గుర్తింపు యూనియన్‌గా ఉన్న సిఐటియు పోరాడి నిలబెట్టింది. తాజాగా గుర్తింపు

మిగతా 2లో..

# 99 పోస్టులే...!

- సొసైటీ స్కూళ్లలో మరో 230
- 117 జిఓతో తరగతుల విలీనం
- ఉపాధ్యాయ పోస్టులకు కత్తెర

**ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి**

డిఎస్‌సి నోటిఫికేషన్ నిరుద్యోగుల ఆశలపై నీళ్లుజల్లింది. మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలన్న నిరుద్యోగుల డిమాండ్‌ను ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకోలేదు. ఎన్నికల ముందు హడావిడిగా అతి తక్కువ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీచేసి, పరీక్షలకు తక్కువ రోజులు సమయం ఇచ్చి నిరుద్యోగులను తీవ్రమైన ఒత్తిడికి గురిచేసింది. ఉపాధ్యాయ పోస్టులు తక్కువ ఉండడంతో నిరుద్యోగుల మధ్య తీవ్రమైన పోటీ నెలకొననుంది. జిఓ 117 అమలుతో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో వెయ్యికిపైగా ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు తగ్గాయి. ఉమ్మడి జిల్లాకు సంబంధించి డిఎస్‌సి నోటిఫికేషన్‌లో ప్రకటించిన 329 ఉపాధ్యాయ పోస్టుల్లో పాఠశాల విద్యకు చెందిన పోస్టులు 99 ఉన్నాయి. గిరిజన, సాంఘిక, బిసి సంక్షేమ, ఎపి మోడల్ స్కూల్, ఎపి రెసిడెన్షియల్ స్కూళ్లలోని ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్, టిజిటి, ప్రిన్సిపాళ్ల పోస్టులు 230 ఉన్నాయి.

వివిధ యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో

మిగతా 2లో..

**సొసైటీ, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఖాళీలు**

| | |
|---|---|
| గిరిజన సంక్షేమశాఖలో ఎస్‌జిటిలు | 87 |
| స్కూల్ అసిస్టెంట్‌లు | 47 |
| గిరిజన సంక్షేమ ఎడ్యుకేషన్ సొసైటీలో | 1 |
| మోడల్ స్కూల్‌లో టిజిటిలు | 9 |
| బిసి సంక్షేమ శాఖలో | 10 |
| సాంఘిక సంక్షేమ ఎడ్యుకేషన్ సొసైటీ స్కూల్స్‌లో | 23 |
| గిరిజన సంక్షేమ ఎడ్యుకేషన్ సొసైటీ స్కూల్స్‌లో | 44 |
| ఎపి రెసిడెన్షియల్ స్కూళ్లలో | 9 |

**ప్రభుత్వ పాఠశాలల్లో భర్తీకానున్న పోస్టులు**

| తెలుగు | హిందీ | ఇంగ్లీష్ | లెక్కలు | పిఎస్ | బిఎస్ | సోషల్ | పిఇటి | ఎస్‌జిటి | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 7 | 27 | 9 | 5 | 4 | 6 | 1 | 26 | 14 | 99 |

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**ప్రజాశక్తి -గ్రేటర్ విశాఖ బ్యూరో** : ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ముగింపు వేడుకల సందర్భంగా విశాఖ చేరుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మంగళవారం సాయంత్రం 5.15 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలునాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా ఇంఛార్జి మంత్రి విడదల రజని, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పార్లమెంట్ సభ్యులు ఎంవివి.సత్యనారాయణ, బివి.సత్యవతి, గొడ్డేటి మాధవి, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జెడ్‌పి చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, డిసిసిబి చెర్మన్ కోలా గురువులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, విశాఖ రేంజ్ డిఐజి విశాల్ గున్ని, అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 5.27 గంటలకు విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మధురవాడ ఐటి హిల్ నెం.3 వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు ముఖ్యమంత్రి చేరుకున్నారు.

హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, టిటిడి మాజీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, ఇతర ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం పిఎం.పాలెంలోని వేదిక వద్దకు ముఖ్యమంత్రి రోడ్డుమార్గంలో బయలు దేరి వెళ్లారు.

ముఖ్యమంత్రి కి స్వాగతం పలుకుతున్న ఎంపీ ఎంవివి

## మొదటి పేజీ తరువాయి..

### 99 పోస్టులే...!

38 పిఇటి పోస్టులు ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖాధికారులు పంపిన ప్రతిపాదనలు సవరించి, నోటిఫికేషన్‌లో 26 పోస్టులకు కుదించింది. జిఒ 117 ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లోని మూడు, నాలుగు, ఐదు తరగతులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి, ఇందులో పనిచేసిన ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు సర్దుబాటు చేసింది. ప్రాథమిక పాఠశాలలను ఒకటి రెండు తరగతులకు పరిమితం చేయడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని ప్రయివేటు స్కూళ్లకు పంపించడంతో విద్యార్థుల సంఖ్య తగ్గింది. దీంతో విద్యార్థులు తక్కువ ఉన్నారన్న సాకుతో ఉపాధ్యాయులను మిగులుగా చూపించింది. మరోవైపు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థి, ఉపాధ్యాయుల నిష్పత్తి పెంచి, ఉపాధ్యాయుల మిగులు తేల్చింది. గతంలో ఆరు నుంచి పది తరగతుల వరకు ఉన్న 1:40 ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తిని ఆరు నుంచి ఎనిమిది వరకు 1:53 నిష్పత్తికి పెంచింది. తొమ్మిది, పది తరగతులకు 1:60 నిష్పత్తికి పెంచింది. ఈ చర్యల ద్వారా ఉపాధ్యాయుల మిగులు చూపించి, దాదాపు 650కి పైగా ఎస్‌జిటి పోస్టులను బ్లాక్ చేసింది. ఎస్‌జిటి పోస్టుల వలె స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మరో 500 వరకు తగ్గాయి. మొత్తం వెయ్యికి పైగా ఉపాధ్యాయ పోస్టులకు కోత పెట్టి, డిఎస్‌సిలో కేవలం 99 పోస్టులను భర్తీ చేయనుంది. వంద శాతం ప్రమోషన్లతో పీడీ పోస్టులను భర్తీ చేయడంతో నోటిఫికేషన్‌లో పీడీ పోస్టుల ఖాళీలు చూపలేదు. జిల్లాలో వాస్తవ ఉపాధ్యాయ పోస్టులను ఖాళీచూపించి మెగా డిఎస్‌సి ద్వారా భర్తీచేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చినబ్బాయ్, నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

### కేంద్రీయ విద్యాలయం మూతకు యత్నాలు

యూనియన్ ఇలాంటి ప్రయత్నాలు చేస్తుందా? అన్న అనుమానం కలుగుతోంది. ఈ విద్యాలయంలో చదువుకున్న వారు పదుల సంఖ్యలో ఐఎఎస్, ఐపిఎస్, ఐఆర్‌ఎస్, బ్యాంకుల్లోనూ ఉన్నత స్థానాల్లో ఉన్నారు.

గతంలో యాజమాన్యం ఇలాంటి నిర్ణయం తీసుకున్నప్పుడు సిఐటియు అడ్డుపడి నిలుపుదల చేసినట్లు యూనియన్ నాయకులు జె.అయోధ్యారామ్ తెలిపారు. తాజాగా కేంద్రీయ విద్యాలయంపై వస్తున్న వార్తలపైనా స్పందిస్తూ ఏ సెక్షన్‌నూ మూసివేయనివ్వబోమని, స్టీల్‌ప్లాంట్‌లో ఈ విద్యాలయం నడిచేలా కృషిచేస్తామన్నారు.

**కేంద్రీయ విద్యలో అడ్మిషన్లు ప్రారంభించాలి : గంగారావు**

ఉక్కు నగరం సెక్టార్ -1లోగల కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల అడ్మిషన్లను తక్షణమే యాజమాన్యం చేపట్టాలని సిఎమ్‌డి అతుల్‌భట్‌కు సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మంగళవారం లేఖ రాశారు. పత్రికల్లో వచ్చిన వార్తా కథనాన్ని ఆయన ఉటంకిస్తూ '1 నుంచి 10వ తరగతి వరకూ క్రమంగా అడ్మిషన్లను రద్దుచేసేలాగ యాజమాన్యం విధానం తీసుకున్నట్లు తెలుస్తుందని, అలా జరిగితే విద్యావ్యవస్థపై తీవ్ర దుష్ప్రభావం కలుగుతుందని పేర్కొన్నారు. 1వ తరగతిలో ప్రవేశాలను నిలిపేస్తే ముందు తరగతులు క్రమంగా రద్దయిపోతాయని, పిల్లలను విలీనం చేయాలనే ఆలోచన కూడా సరైంది కాదని వివరించారు. ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం కెవి నిర్వాహకులకు ఇచ్చిన డైరెక్షన్‌లో విద్యార్థులను తగ్గించేలాగ, సెక్షన్‌లను కుదించేలాగ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుందని, ఈ చర్యలు పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెడతాయని పేర్కొన్నారు. డిఫెన్స్ ఉద్యోగుల పిల్లలకు, బిపిఎల్ వారికి సామాజిక బాధ్యతతో కెవి విద్యనందిస్తుందని, 27 సెక్షన్లు, 1057 మంది పిల్లలతో విలసిల్లుతున్న తరుణంలో ఇలాంటి నిర్ణయం సరైంది కాదని పేర్కొన్నారు. తక్షణమే 1వ తరగతి ఇతర తరగతులకూ అడ్మిషన్లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

### స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన పూజ

**ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ :** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ పూజలో ఉభయదాతలు పాల్గొన్నారు. బుధవారం వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించుటకు విశేషమైన రోజు అయినందున దేవస్థానంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు అక్షరాభ్యాసం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. అక్షరాభ్యాసానికి రూ.200 రుసుము చెల్లించి టిక్కెట్టు పొందాలని పేర్కొన్నారు. పూజా పూజసామగ్రిని భక్తులు తెచ్చుకోవాలని తెలిపారు. అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులకు దేవస్థానం ఉచితంగా పలక, పెన్ను, పుస్తకం సమకూర్చనున్నట్లు పేర్కొన్నారు.

### నరసింగరావుకు నేషనల్ బెస్ట్ వర్కర్ అవార్డు

**ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ :** అనకాపల్లి ఆర్‌టిఐ సెల్ అధ్యక్షునిగా పనిచేస్తున్న బల్లిన నరసింగరావుకు విఎంపి నేషనల్ బెస్ట్ వర్కర్ అవార్డు ప్రకటించారు. మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ప్రపంచ మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో నరసింగరావుకు ఈ అవార్డును అందజేశారు.

### ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ అంపైర్‌గా శర్మ

**ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ** : లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం డివిజన్‌లో పని చేస్తున్న బ్లూ బ్యాడ్జ్ ఇంటర్నేషనల్ అంపైర్ డివిఎస్‌వై శర్మ ఫిబ్రవరి 17 నుండి 23 వరకు అస్సాంలోని గౌహతిలో జరిగే ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌కు సాంకేతిక అధికారి (అంపైర్)గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ శారదా ప్రసాద్ దాస్, మేనేజర్ పి అండ్ ఐఆర్ భగవాన్ ప్రసాద్, ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు ఎం.కామేశ్వరి, ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్, ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

### ఐసిఐసిఐ ప్రూ గోల్డ్ పెన్షన్ సేవింగ్స్ ప్రారంభం

**ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ ఐసిఐసిఐ ప్రూ గోల్డ్ పెన్షన్ సేవింగ్స్‌ను మంగళవారం విశాఖలో ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పాల్టా మాట్లాడుతూ, ఇది పన్ను ప్రయోజనాలను అందించే పెన్షన్ ఉత్పత్తి, కస్టమర్లు క్రమబద్ధమైన రీతిలో పొదుపు చేయటానికి, ఆర్థికంగా స్వతంత్ర రిటైర్డ్ జీవితాన్ని గడపడానికి కావలసిన రిటైర్‌మెంట్ కార్పస్‌ను రూపొందించడానికి ఇది వీలు కల్పిస్తుందని తెలిపారు. వినియోగదారులు పెట్టిన పెట్టుబడికి భద్రత అందించటమే కాకుండా కాంప్లిమెంటరీ హెల్త్ చెకప్, పాక్షిక ఉపసంహరణలను సైతం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.A.No. 92/2023 in O.S.No. 36/2020**

**బిట్వీన్:** బుద్ధ రవిశంకర అచ్చియ్యనాయుడు ... పిటీషనర్ / ప్లెయింటిఫ్
**అండ్:** పెంటకోట పరదేశినాయుడు (డైడ్) ... రెస్పాండెంట్ / డిఫెండెంట్
**టు:**
**2)** పెంటకోట సతీష్, తండ్రి లేటు పరదేశినాయుడు, హిందూ, వయసు 52 సంIIలు, డో.నెం. 15-15-16, పి.వి.ఆర్.నాయుడువీధి, గవరపాలెం, అనకాపల్లి, విశాఖ జిల్లా.
**3)** పెంటకోట దుర్గాప్రసాద్, తండ్రి లేటు పరదేశినాయుడు, వయసు 46 సంIIలు -డిటో-
**4)** శిలపరశెట్టి లత, భర్త రమణారావు, హిందూ, వయసు 43 సంIIలు, మెట్టమీద కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా.
**5)** పొలమరశెట్టి త్రినాథ్, హిందూ, వయసు 50 సంIIలు, - డిటో -
**6)** పొలమరశెట్టి వినీత, D/o. త్రినాథ్ వయసు 25 సంIIలు, - డిటో -
**7)** పొలమరశెట్టి స్వరూప్, తండ్రి త్రినాథ్ వయసు 18 సంIIలు, - డిటో -

**సెక్షన్ 5 నోటీస్**

పై పిటిషన్‌లో శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **29-02-2024 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 నిIIలకు** మీరు స్వయంగా గాని లేక మీ లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

**వద్దాది వెంకట్రావు**
అడ్వకేట్, అనకాపల్లి

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.A.No. 93/2023 in O.S.No. 36/2020**

**బిట్వీన్:** బుద్ధ రవిశంకర అచ్చియ్యనాయుడు ... పిటీషనర్ / ప్లెయింటిఫ్
**అండ్:** పెంటకోట పరదేశినాయుడు (డైడ్) ... రెస్పాండెంట్ / డిఫెండెంట్
**టు:**
**2)** పెంటకోట సతీష్, తండ్రి లేటు పరదేశినాయుడు, హిందూ, వయసు 52 సంIIలు, డో.నెం. 15-15-16, పి.వి.ఆర్.నాయుడువీధి, గవరపాలెం, అనకాపల్లి, విశాఖ జిల్లా.
3) పెంటకోట దుర్గాప్రసాద్, తండ్రి లేటు పరదేశినాయుడు, వయసు 46 సంIIలు -డిటో-
4) శిలపరశెట్టి లత, భర్త రమణారావు, హిందూ, వయసు 43 సంIIలు, మెట్టమీద కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా.
5) పొలమరశెట్టి త్రినాథ్, హిందూ, వయసు 50 సంIIలు, - డిటో -
6) పొలమరశెట్టి వినీత, D/o. త్రినాథ్ వయసు 25 సంIIలు, - డిటో -
7) పొలమరశెట్టి స్వరూప్, తండ్రి త్రినాథ్ వయసు 18 సంIIలు, - డిటో -

**ఆర్డర్ 22 రూల్ 9 నోటీస్**

పై పిటిషన్‌లో శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **29-02-2024 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 నిIIలకు** మీరు స్వయంగా గాని లేక మీ లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

**వద్దాది వెంకట్రావు**
అడ్వకేట్, అనకాపల్లి

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.A.No. 94/2023 in O.S.No. 36/2020**

**బిట్వీన్:** బుద్ధ రవిశంకర అచ్చియ్యనాయుడు ... పిటీషనర్ / ప్లెయింటిఫ్
**అండ్:** పెంటకోట పరదేశినాయుడు (డైడ్) ... రెస్పాండెంట్ / డిఫెండెంట్
**టు:**
**2)** పెంటకోట సతీష్, తండ్రి లేటు పరదేశి నాయుడు, హిందూ, వయసు 52 సంIIలు, డో.నెం. 15-15-16, పి.వి.ఆర్.నాయుడువీధి, గవరపాలెం, అనకాపల్లి, విశాఖ జిల్లా.
3) పెంటకోట దుర్గాప్రసాద్, తండ్రి లేటు పరదేశినాయుడు, వయసు 46 సంIIలు -డిటో-
4) శిలపరశెట్టి లత, భర్త రమణారావు, హిందూ, వయసు 43 సంIIలు, మెట్టమీద కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా.
5) పొలమరశెట్టి త్రినాథ్, హిందూ, వయసు 50 సంIIలు, - డిటో -
6) పొలమరశెట్టి వినీత, D/o. త్రినాథ్ వయసు 25 సంIIలు, - డిటో -
7) పొలమరశెట్టి స్వరూప్, తండ్రి త్రినాథ్ వయసు 18 సంIIలు, - డిటో -

**ఆర్డర్ 22 రూల్ 4 నోటీస్**

పై పిటిషన్‌లో శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **29-02-2024 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 నిIIలకు** మీరు స్వయంగా గాని లేక మీ లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

**వద్దాది వెంకట్రావు**
అడ్వకేట్, అనకాపల్లి

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.A.No. 35/2020 in I.A.No. 96/2023 in O.S.No. 36/2020**

**బిట్వీన్:** బుద్ధ రవిశంకర అచ్చియ్యనాయుడు . . . పిటీషనర్ / ప్లెయింటిఫ్
**అండ్:** పెంటకోట పరదేశినాయుడు (డైడ్) . . . రెస్పాండెంట్ / డిఫెండెంట్
**టు:**
**2)** పెంటకోట సతీష్, తండ్రి లేటు పరదేశినాయుడు, హిందూ, వయసు 52 సంIIలు, డో.నెం. 15-15-16, పి.వి.ఆర్.నాయుడువీధి, గవరపాలెం, అనకాపల్లి, విశాఖ జిల్లా.
3) పెంటకోట దుర్గాప్రసాద్, తండ్రి లేటుపరదేశినాయుడు, వయసు 46 సంIIలు -డిటో-
4) శిలపరశెట్టి లత, భర్త రమణారావు, హిందూ, వయసు 43 సంIIలు, మెట్టమీద కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా.
5) పొలమరశెట్టి త్రినాథ్, హిందూ, వయసు 50 సంIIలు, - డిటో -
6) పొలమరశెట్టి వినీత, D/o. త్రినాథ్ వయసు 25 సంIIలు, - డిటో -
7) పొలమరశెట్టి స్వరూప్, తండ్రి త్రినాథ్ వయసు 18 సంIIలు, - డిటో -

**ఆర్డర్ 22 రూల్ 9 నోటీస్**

పై పిటిషన్‌లో శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **29-02-2024 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 నిIIలకు** మీరు స్వయంగా గాని లేక మీ లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

**వద్దాది వెంకట్రావు**, అడ్వకేట్, అనకాపల్లి

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.A.No. 35/2020 in I.A.No. 97/2023 in O.S.No. 36/2020**

**బిట్వీన్:** బుద్ధ రవిశంకర అచ్చియ్యనాయుడు . . . పిటీషనర్ / ప్లెయింటిఫ్
**అండ్:** పెంటకోట పరదేశినాయుడు (డైడ్) . . . రెస్పాండెంట్ / డిఫెండెంట్
**టు:**
**2)** పెంటకోట సతీష్, తండ్రి లేటు పరదేశినాయుడు, హిందూ, వయసు 52 సంIIలు, డో.నెం. 15-15-16, పి.వి.ఆర్.నాయుడువీధి, గవరపాలెం, అనకాపల్లి, విశాఖ జిల్లా.
3) పెంటకోట దుర్గాప్రసాద్, తండ్రి లేటుపరదేశినాయుడు, వయసు 46 సంIIలు -డిటో-
4) శిలపరశెట్టి లత, భర్త రమణారావు, హిందూ, వయసు 43 సంIIలు, మెట్టమీద కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా.
5) పొలమరశెట్టి త్రినాథ్, హిందూ, వయసు 50 సంIIలు, - డిటో -
6) పొలమరశెట్టి వినీత, D/o. త్రినాథ్ వయసు 25 సంIIలు, - డిటో -
7) పొలమరశెట్టి స్వరూప్, తండ్రి త్రినాథ్ వయసు 18 సంIIలు, - డిటో -

**ఆర్డర్ 22 రూల్ 4 నోటీస్**

పై పిటిషన్‌లో శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **29-02-2024 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 నిIIలకు** మీరు స్వయంగా గాని లేక మీ లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

**వద్దాది వెంకట్రావు**, అడ్వకేట్, అనకాపల్లి

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.A.No. 35/2020 in I.A.No. 95/2023 in O.S.No. 36/2020**

**బిట్వీన్:** బుద్ధ రవిశంకర అచ్చియ్యనాయుడు . . . పిటీషనర్ / ప్లెయింటిఫ్
**అండ్:** పెంటకోట పరదేశినాయుడు (డైడ్) . . . రెస్పాండెంట్ / డిఫెండెంట్
**టు:**
**2)** పెంటకోట సతీష్, తండ్రి లేటు పరదేశినాయుడు, హిందూ, వయసు 52 సంIIలు, డో.నెం. 15-15-16, పి.వి.ఆర్.నాయుడువీధి, గవరపాలెం, అనకాపల్లి, విశాఖ జిల్లా.
3) పెంటకోట దుర్గాప్రసాద్, తండ్రి లేటుపరదేశినాయుడు, వయసు 46 సంIIలు -డిటో-
4) శిలపరశెట్టి లత, భర్త రమణారావు, హిందూ, వయసు 43 సంIIలు, మెట్టమీద కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా.
5) పొలమరశెట్టి త్రినాథ్, హిందూ, వయసు 50 సంIIలు, - డిటో -
6) పొలమరశెట్టి వినీత, D/o. త్రినాథ్ వయసు 25 సంIIలు, - డిటో -
7) పొలమరశెట్టి స్వరూప్, తండ్రి త్రినాథ్ వయసు 18 సంIIలు, - డిటో -

**సెక్షన్ 5 నోటీస్**

పై పిటిషన్‌లో శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **29-02-2024 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 నిIIలకు** మీరు స్వయంగా గాని లేక మీ లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

**వద్దాది వెంకట్రావు**, అడ్వకేట్, అనకాపల్లి

## మురళీ మాధవ విద్యాలయ వార్షికోత్సవం

వార్షికోత్సవంలో పాల్గొన్న రమణకుమారి, తదితరులు

ప్రజాశక్తి - మాధవధార : మాధవధారలోని మురళీ మాధవ విద్యాలయం 15వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలక మండల సభ్యులు పేడాడ రమణికుమారి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్న మురళీ మాధవ విద్యాలయం కరస్పాండెంట్ సనపల మురళీధర్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం, 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, శ్రీ మాధవ యువజన సమాజం కన్వీనర్ సనపల రామ్‌గోపాలరావు, మురళీ మాధవ విద్యాలయం ప్రిన్సిపల్ సనపల సత్యవతి పాల్గొన్నారు.

## పంటల సాగు నమోదుపై పరిశీలన

ప్రజాశక్తి-ఆనందపురం: ప్రస్తుత రబీ సీజన్‌లో పంటల సాగు నమోదుపై వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయంలోని ప్రణాళిక విభాగం ఉపసంచాలకులు ఎం.జగ్గారావు పరిశీలించారు.మంగళవారం వేములవలస రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు అనంతరం గొట్టిపల్లి గ్రామంలో ఇ-పంటల నమోదుపై ఆరా తీశారు. రికార్డుల్లో నమోదు వివరాలకు, క్షేత్రస్థాయిలో రైతు వేసిన పంట రకాలు, విస్తీర్ణం తదితర వివరాలు సరిపోయాయా లేదో సరిపోల్చి పరిశీలన జరిపారు. భీమిలి ఎడిఎ డాక్టర్ బొడ్డేపల్లి విజయప్రసాద్, స్థానిక ఎఒ సిహెచ్ సంధ్య రత్నప్రభ, వివిఎలు, రైతులు పాల్గొన్నారు.

## నాసా పోటీల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మధురవాడ : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'నాసా' అంతరిక్ష పరిశోధనా సంస్థ నిర్వహించిన నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో పిఎం పాలెంలోని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, మధురవాడ బ్రాంచ్ విద్యార్థులు మంచి ప్రతిభను కనపరచారు. విద్యలోనూ, వైజ్ఞానిక విషయాల్లోనూ సత్తా చాటి, అంతర్జాతీయ స్థాయిలో నారాయణ విద్యాసంస్థ ఖ్యాతిని ఇనుమడింపజేసిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల ఎజిఎం రాజ్‌కుమార్, ఆర్ఐ రఘు,అకడమిక్ కోఆర్డినేటర్ సూర్య ప్రతాప్, ప్రిన్సిపల్ లలిత, కుమారి అభినందించారు.

# కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రావాలి

### ఎపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్యం ఠాకూర్

ప్రజాశక్తి - పెందుర్తి : ఎపిలో కాంగ్రెస్ పూర్వవైభవానికి బూత్ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు పార్టీ కేడరంతా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందనిఎపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్యం ఠాకూర్ పిలుపునిచ్చారు. మంగళవారం 97వ వార్డు సుజాతనగర్ ఇంద్రాణి ఫంక్షన్ హాల్‌లో ఆరు జిల్లాల పార్టీ ముఖ్య నాయకులతో ఆర్గనైజింగ్ సెక్రటరీ వేగి దివాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

మాట్లాడుతున్న మాణిక్యం ఠాకూర్

ఈ సందర్భంగా మాణిక్యం ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు రాష్ట్రంలో అభిమానులు, కార్యకర్తలు ఉన్నారని, వారందరినీ మళ్లీ ఏకతాటిపైకి తేవడం ద్వారా క్షేత్రస్థాయిలో ఉత్సాహంగా పనిచేయాలని, తద్వారా వచ్చే ఎన్నికల్లో సత్తా చాటే స్థాయికి చేరుకునేలా ప్రతిఒక్కరూ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.పార్టీ అధిష్టానం ఎవరికి టిక్కెట్ ఇచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో ఎపి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ షఫీఉల్లా, ఎపిసిసి జనరల్ సెక్రటరీ గిడుగు రుద్రరాజు, విశాఖ జిల్లా అధ్యక్షులు గొంప గోవింద్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డ శ్రీనివాస్, విజయనగరం జిల్లా అధ్యక్షులు శరగడం రమేష్ కుమార్, అల్లూరి జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు, పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆడారి రమేష్ నాయుడు, నాయకులు కొయ్య ప్రసాద్‌రెడ్డి, రాము, దారప్ప, లక్కోజీరావు, మహిళా నేతలు, బూత్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అక్రమాల పుట్టగా సెంచరీ క్లబ్

- నిబంధనలకు విరుద్ధంగా జూదం, బెట్టింగులు
- క్లబ్ సభ్యులు శివాజీ, వెంకటరమణ ఆరోపణ

ప్రజాశక్తి- సీతమ్మధార/ కలెక్టరేట్ : నగరంలోని మహారాణిపేటలోని ఐబిపి సెంచరీ క్లబ్‌ను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని క్లబ్ మాజీ సభ్యుడు కె.శివాజీ ఆరోపించారు. మంగళవారం నగరంలోని ప్రయివేటు హోటల్‌లో మీడియాతో మాట్లాడుతూ, 1934లో బ్రిటీష్ ప్రభుత్వం హయాంలో స్థాపించిన క్లబ్‌ను 1936లో రిజిస్ట్రేషన్ చేశారన్నారు. ప్రస్తుతం 1200మంది సభ్యులున్న క్లబ్‌లో నిబంధనలకు విరుద్ధంగా డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్నారని,పేకాట, క్రికెట్ బెట్టింగులు కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దీంతో కుటుంబసమేతంగా క్లబ్‌కు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. ఇదే క్లబ్ సభ్యులు ఒకరు కొద్దినెలల క్రితం సీతమ్మధారలో డిఫెన్స్ మద్యాన్ని అక్రమంగా నిల్వ చేసి పోలీసులకు పట్టుబడ్డారన్నారు. పేకాట, టెన్నిస్ కోర్టులో పార్కింగ్ వద్దు అన్నందుకు తనను అక్రమంగా 2019లో సస్పెండ్ చేశారని, తనతో ఉన్నాడన్న నెపంతో తన స్నేహితుడు పి.వెంకటరమణను కూడా అన్యాయంగా సస్పెండ్ చేశారన్నారు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే, కోర్టు ఆదేశాల మేరకు తన సభ్యత్వాన్ని పునరుద్ధరించారన్నారు. అయితే క్లబ్ అక్రమాలపై ప్రశ్నించిన ఐటి మంత్రి గుడివాడ అమర్, స్థానిక కార్పొరేటర్‌కు ఉచిత సభ్యత్వాన్ని ఇచ్చి స్వామి భక్తి చాటుకున్నారన్నారు. గడువు ముగిసినా . క్లబ్ పాలకవర్గం ఎన్నికలు నిర్వహించడం లేదని, క్లబ్‌లో పనిచేస్తున్న వారికి కార్మిక శాఖ నిబంధనల ప్రకారం వేతనాలు, ఇతర ప్రయోజనాలు ఇవ్వడం లేదన్నారు.క్లబ్ సభ్యత్వం రూ.5 లక్షలు వుండగా, అనుయాయులకు రూ.4 లక్షలకు తగ్గించేశారన్నారు. 2019-22 కాలంలో క్లబ్ నిర్వహణకు సంబంధించి రూ.70 లక్షలు నుంచి రూ. 80 లక్షలు వరకు నిధులు దుర్వినియోగం చేశారని,. ఇది కప్పి పుచ్చుకునేందుకు ఎన్నికలు జరపలేదని విమర్శించారు. దీనిపై స్పందనలోనూ ఫిర్యాదు చేశానన్నారు. పి.వెంకట రమణ మాట్లాడుతూ, క్లబ్ అక్రమాలపై ఎవరైనా ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తున్నారన్నారు.

## నేరాలు ఘోరాలు

### కిలోన్నర గంజాయితో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-గొలుగొండ:కిలోన్నర గంజాయితో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని కేడీపేట ఎస్సై ఎం.ఉపేంద్ర తెలిపారు. మంగళవారం కేడీపేట పిహెచ్‌సి వద్ద చెక్ పోస్టు వద్ద నుంచి తెలంగాణా రాష్ట్రం బోపాలపల్లికి చెందిన బోల్లా అనిల్, బోనగిరి యుగంధర్ కాలినడక నడిచి వెళ తున్నారన్నారు. అనుమానం వచ్చి వారి బ్యాగులను తనిఖీ చేయగా గంజాయి గుర్తించామన్నారు. దీంతో ఇద్దరు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వారి వద్ద ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## గుండెపోటుతో మాజీ ఎంపిటిసి మృతి

శినగం గురునాథరావు(ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని కుసులవాడ పంచాయతీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి శినగం గురునాథరావు సోమ వారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గుర్నా థరావుకు భార్య వాసవి లక్ష్మీ కాంతం కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. గురునాథ రావు పార్థివదేహాన్ని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్, తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, టిడిపి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, కోరాడ నాగభూషణరావు, నాయకులు మజ్జి వెంకటరావు, బంక సత్యం వైస్ ఎంపిపిలు పాండ్రింకి శ్రీను తదితరులు సందర్శించి, సంతాపం తెలిపారు. గురునాథరావు సేవలను కొనియాడారు.

## త్వరలో పంచగ్రామాల భూసమస్యకు పరిష్కారం

### - దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి- పెందుర్తి : పంచ గ్రామాల భూసమస్యకు అతిత్వరలో పరిష్కారం చూపుతామని దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. మంగళవారం వెంకటాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వరస్వామిని స్థానిక ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌తోకలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పంచగ్రామాల సమస్యపై స్థానిక ఎమ్మెల్యే పదేపదే తన దృష్టికి తెచ్చారన్నారు. దీనిపై ఎమ్మెల్యే, సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించామన్నారు. ముఖ్యమంత్రి జగన్ కూడా ఈ సమస్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఇప్పటికే దేవాలయానికి ప్రత్యామ్నాయంగా భూమిని కేటాయించామని, కొద్దిరోజుల్లో ఈ సమస్య కొలిక్కి వస్తుందన్నారు. ఇప్పటికే పంచగ్రామాల్లోని ఇళ్ల మరమ్మతులకు అనుమతులిచ్చామన్నారు. వెంకటాద్రిపై చేపట్టిన అభివృద్ధిని ప్రశంసించారు

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KOVVUR**

**I.A. No. 562 / 2022**

**0.S. No. 172 /2012**

చీరపూరి సత్యనారాయణ **...పిటిషనరు /వాది**

**మరియు**

వాకచర్ల నాగలక్ష్మి వగైరా **...రెస్పాండెంట్స్ /ప్రతివాదులు**

*To:*

*3వ రెస్పాండెంట్ /ప్రతివాది:*

శ్రీమతి వాకచర్ల రమ్యమణిదేవికృష్ణ, తండ్రి: లేటు రమేష్‌బాబు, భర్త మణి సాయి, యునియన్ బ్యాంకు వీధి ఎదురుగా, స్ట్రీట్ నెం. 8, ప్లాట్ నెం. 301, స్కై ల్యాండ్ అపార్ట్‌మెంట్, మధురవాడ, విశాఖపట్నం.

**...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు**

పై నెంబరు పిటిషన్ IA 562/2022, IN O.S 172/2012 సంగతులు తెలియజేయు నిమిత్తం 3వ రెస్పాండెంట్ / ప్రతివాదికు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికీ సదరు 3వ రెస్పాండెంట్ / ప్రతివాది బుద్ధిపూర్వకముగా AVOID చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వార పిటిషన్ సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు పిటిషన్ లో మీకు ఏమైనా అభ్యంతరములు వున్న యెడల **ది. 21-02-2024 వ తేదిన ఉదయం 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

***వాయిదా : 21-02-2024***

**ఆత్మూరి సత్యనారాయణ**

వాది తరపు అడ్వకేట్, కొవ్వూరు

కొవ్వూరు, సెల్: 9849847197

ది. 4-02-2024 తూ॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్

**IN THE HON'BLE DISTRICT CONSUMER REDRESSAL COMMISSION-II AT: VISAKHAPATNAM C.C.258/2022**

**Between:**
Kandula Chalapathi Rao and another ... Complainants

**And:**
Sri Pusarla Visweswara Rao and another ...Opposite Parties

**NOTICE**

To,
**Proposed Opposite Party No.3:**
**Vasavi Mutually aided Co-operative House Building Society Limited,**
Rep. by its President,
#1-57-4, Sector-II/232,
Venkojipalem,
Visakhapatnam-530017.

Whereas the Complainants herein filed CC.258/2022 against the Opposite Parties for handover three bed room bearing Flat No. D-501, in Block-D in fifth floor along with car parking space of an extent of 100 sft together with an extent of 1285 Sft of "THE ADDRESS" and for other reliefs before the Hon'ble District Consumer Redressal Commission-II at Visakhapatnam. The matter stands posted to **01-03-2024** for your appearance in the above commission. You are therefore called upon to appear before the commission on **01-03-2024** at **10:30 A.M** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

**M.RAMDAS**, Advocate,
D.No.47-11-13,
Dwarakanagar,Visakhapatnam.

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM I.A.796/2022 in O.S.360/2017**

**Between:**
Smt. Sakileti Venkata Lakshmi (died)
& Smt. Sakileti Venkata Padmavathi ...Petitioner/Plaintiff

**And:**
Sri Kommireddy Padmanabham
& others ...Respondents/Defendants

To,
**Proposed Respondents/Defendants:**
**R-5: Smt. Palavalasa Sirisha,**
W/o. Palavalasa Chandra Mohan (late),
Hindu, aged about 41 years,
Managing Partner of M/s. Nikhil Construction, R/at D.No. 55-7-37/1,
Sri Lalitha Nivas, H.B. Colony,
Visakhapatnam.
**R-6: Sri Palavalasa Nikhil,**
S/o. Palavalasa Chandra Mohan (late),
Hindu, aged about 20 years,
Managing Partner of
M/s. Nikhil Construction, Rest-do-

Take notice that the above-named petitioner/plaintiff filed the above I.A.796/2022, Order 22 Rule 4 of CPC for adding you (R-5 & R-6) as legal heirs of deceased 4th respondent/defendant i.e Palavalasa Chandra Mohan and the matter stands posted to **06-03-2024** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **06-03-2024** at **10:30 A.M** in the above Courtto answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)

**T.V. SUBRAHMANYESWARA RAO,**
Advocate
Visakhapatnam, **Cell: 9885617495.**

# 'దమ్ము'న్న శ్రీనివాస్!

### క్షతగాత్రుడైన యాచకుడికి సపర్యలు

### వైద్యానికి తీసుకెళ్లిన నిత్య సామాజిక సేవకుడు

గాయపడిన యాచకుడికి సపర్యలు చేస్తున్న దమ్ము శ్రీనివాసరావు

ప్రజాశక్తి- వేపగుంట : సేవకు అంధత్వం, అనారోగ్య సమస్యలు అడ్డం కాదని నిత్యసేవకుడు, జివిఎంసి పారిశుధ్య విభాగం ఉద్యోగి దమ్ము శ్రీనివాసరావు మరోమారు నిరూపించారు. ఇప్పటికే వినూత్న, విశేష సేవలతో ప్రజల గుర్తింపు, మన్ననలు పొందిన శ్రీనివాస్, మంగళవారం ప్రమాదానికి గురైన యాచకుడిని సపర్యలు చేయడంతోపాటు, సకాలంలో వైద్యసేవలు అందేలా తనవంతు సాయం చేసి మరోమారు శభాష్ అనిపించుకున్నాడు. గోపాలపట్నం పెట్రోల్ బంక్ కూడలి ఆర్చి వద్ద మంగళవారం అనుకోని ప్రమాదానికి గురైన ఒక యాచకుడు గాయాలతో తీవ్ర రక్తస్రావమై, అచేతనావస్థలో నడిరోడ్డుపై పడి ఉన్నాడు. అటుగా ఎంతోమంది వెళుతున్నా, ఏ ఒక్కరూ ఆ యాచకుడిని పట్టించుకున్న పాపాన పోలేదు. అదే సమయంలో అక్కడే పారిశుధ్య విధులను నిర్వహిస్తున్న దమ్ము శ్రీనివాసరావు, యాచకుడి దుస్థితిని గమనించి, తక్షణమే తనకు తానుగా అతనికి సపర్యలు చేశాడు. తాగేందుకు నీరివ్వడంతోపాటు, రక్తస్రావం కాకుండా గాయానికి కట్టుకట్టాడు.పోలీసుల సాయంతో తీసుకుని, క్షతగాత్రుడిని స్వయంగా వాహనంలోకి తోడ్కొని ఆసుపత్రికి తరలించారు. గాయాలపాలైన యాచకుడికి ఆపద్బాంధవుడయ్యాడు. ఇదొక్కటే కాదు, నిత్యం ఏదో ఒక సామాజిక సేవతో ప్రజల నోటిలో నాలుకలా ఉన్న దమ్ము శ్రీనివాస్, వాస్తవానికి ఒక కన్ను లేని అంధుడు, అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్నాడు. అయినా ఇవేవీ సేవకు అడ్డం రావని నిరూపిస్తూ, పలువురి ప్రశంసలు పొందుతున్నాడు.

# బీమా పరిహారం అందజేత

మృతుని భార్యకు మంజూరు పత్రం ఇస్తున్న ఎంపిపి

**ప్రజాశక్తి- తగరపువలస :** కిడ్నీ వ్యాధితో ఇటీవల మృతి చెందిన భీమిలి మండలం, టి నగరపాలెం గ్రామానికి చెందిన పి రామకృష్ణ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పరిహారానికి సంబంధించి మంజూరు పత్రాలను అతనిభార్య, నామినీ నారాయణమ్మకు మంగళవారం ఎంపిపి డివిఎస్ఎస్-ఎస్.రాజు అందజేశారు. రామకృష్ణ మృతి చెందిన వెంటనే అప్పట్లోనే బీమా తక్షణసాయంగా రూ.10వేలును అందజేశారు. మిగతా మొత్తానికి సంబంధించి మంజూరు పత్రాలను అందించి, రూ.90వేలు నామినీ బ్యాంకు ఖాతాల్లో జమ అయిందని తెలిపారు. సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమి, ఎంపిటిసి సభ్యులు పల్లా నీలిమ, వైసిపి నాయకులు చంద్రశేఖర్, సన్యాసిరావు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు

# జైళ్లశాఖ అధికారులకు ఓరియంటేషన్

శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న డిజి, ఐజిలు

**ప్రజాశక్తి - ఆరిలోవ** : విశాఖ కేంద్రకారాగారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జైళ్ళశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పునశ్చరణ తరగతులను ప్రారంభించారు. రాష్ట్రంలోని జైళ్ళశాఖ డిఐజిలు, పర్యవేక్షణాధికారులు, జైలర్లు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఒరియంటేషన్ తరగతులను జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా, రాష్ట్ర జైళ్ల శాఖ ఐజి డాక్టర్ ఇండ్ల శ్రీనివాసరావుతో కలిసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.

ఎయు సోషియాలజీ ప్రొఫెసర్ శ్రీమన్నారాయణ ఆస్పెక్ట్స్ ఆఫ్ సోషల్ ఇంక్యుబెషన్ కేంద్రం గురించి, వాటి ద్వారా ఖైదీలకు చేపట్టే సంస్కరణల గురించి వివరించారు. జైళ్ళ ఉప శాఖాధికారులు ఎంఆర్ రవికిరణ్, ఎం.వరప్రసాద్‌లు జైళ్లను ఎలా అభివృద్ధి చేయాలి, ఫైనాన్షియల్ ప్లానింగ్, జైళ్ళ భవిష్యత్ ప్రణాళిక మున్నగు విషయాలను మానిటర్ ద్వారా ప్రెజెంటేషన్ చేసి, తెలియజేసారు. అంతక ముందు జైళ్ళ శాఖకు సంబందించిన యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లను డిఐజి హరీష్ కుమార్ గుప్తా లాంఛనం గా విడుదల చేసారు. విశాఖ కేంద్ర కారాగారం పర్యవేక్షణాధికారి ఎస్.కిషోర్ కుమార్, అదనపు పర్యవేక్షణాధికారి ఎం. వెంకటేశ్వర్లు, జైలు అధికారులు పాల్గొన్నారు.

# భాగ్యలక్ష్మి సేవలు మరువలేనివి

**ప్రజాశక్తి -తగరపువలస :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారి భాగ్యలక్ష్మి విధి నిర్వహణలో అందించిన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. మంగళవారం జివిఎంసి ఒకటో వార్డు రాజవీధిలో ఆమె సంస్మరణసభ జరిగింది. భాగ్యక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లార్డ్ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యాన జరిగిన సభలో ఆమెతో ఉన్న అనుబంధాన్ని , ఆప్యాయత, అనురాగాలను పూర్వ విద్యార్థులంతా నెమరు వేసుకున్నారు. మందస మండల ఇఒపిఆర్‌డి రఘుపతి మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగ్యలక్ష్మి అంకితభావంతో పనిచేసేవారన్నారు. కశింకోట ఎంపిడిఒ శేషు, శ్రీకాకుళం పిఆర్ డిఇఇ రాధారాణి, సీతంపేట ప్రాంతీయ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ .ఉష, పద్మనాభం మండల పరిషత్ సూపరింటెండెంట్ రాధ పాల్గొన్నారు.

# కార్మికనగర్‌లో సిపిఎం అండతో భూపోరాటం

ఇళ్ల స్థలాలకు జెండాలు పాతేందుకు వచ్చిన పేదలు

## ఇళ్ల స్థలాలకు ఉప్పెనలా కదిలొచ్చిన పేదలు

## చదును చేసిన స్థలంలో జెండాలు పాతివేత

**ప్రజాశక్తి- పెందుర్తి** : పెందుర్తి కార్మికనగర్‌లోని సుమారు 100 మంది పేదలు మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలకు భూపోరాటం చేశారు. ఇళ్లస్థలాలను ఆక్రమించి, సిపిఎం జెండాలను పాతారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు బి.జగన్ మాట్లాడుతూ, కార్మిక నగర్ పేదలకు ఇళ్లస్థలాలు పట్టాలు ఇవ్వాలని 2019 నుంచి అనేక దఫాలుగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరిగి మొరపెట్టుకున్నారన్నారు. రేపు, మాపు అంటూ ఇన్నాళ్లుగా కాలయాపన చేయడమే తప్ప, పేదలకు ఇళ్లపట్టాలిచ్చే దాఖలాలు కనిపించడం లేదన్నారు. ఇప్పటికే పెందుర్తి ప్రాంతంలో రాజకీయ నాయకులు, బడాబాబులు ఎకరాలకెకరాలు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ చేసుకుంటుంటే, పేదలకు 60 గజాల స్థలం ఇవ్వడానికి తాత్సారంచేయడం, నిరాకరిస్తూ వస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో ఏళ్ల తరబడి ఎదురుచూపులు చూస్తున్నా, ప్రయోజనం చేకూర్చే దాఖలాలు కనిపించక పోవడంతో పేదలంతా తమకు ఇళ్లస్థలాల కోసం సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగి, ఇప్పటికే చదును చేసుకున్న స్థలంలోకి మూకుమ్మడిగా వెళ్లి, జెండాలను పాతారు. సుమారు వందమంది పేదలు అక్కడే పాకలు వేసుకునేందుకు సిద్ధపడ్డారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ స్పందించాలని, పేదల ఇళ్లస్థలాలకు పట్టాలను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జోన్ కమిటీ సభ్యులు శంకరరావు, అప్పలనాయుడు, విజయమ్మ, అనంతలక్ష్మి వాసు, ఈశ్వరరావు, అన్నపూర్ణ, లక్ష్మి, మహేష్, రాజు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సిపిఎం ఎర్రజెండా

## సంస్మరణ సభలో ఆర్‌కెఎస్‌వి.కుమార్

**ప్రజాశక్తి - ఆరిలోవ** : పేద ప్రజలకు అండగా సిపిఎం ఎర్రజెండా నిరంతరం పనిచేస్తుందని ఆ పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి. కుమార్ అన్నారు. పదోవార్డు ఆరిలోవ బిఎన్ఆర్ నగర్ కాలనీలో సిపిఎం సభ్యులు, ఆరిలోవ జోన్ ఐద్వా కార్యదర్శి గౌరీ భర్త సంగరెడ్డి తవిటినాయుడు సంస్మరణ సభ జరిగింది. ముందుగా తవిటినాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాపీమేస్త్రీగా పనిచేస్తూ, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి కృషిచేసిన తవిటినాయుడు చిన్న వయస్సులోనే తనువు చాలించడం బాధాకరమన్నారు. తన భార్య గౌరిని ఐద్వాలోనూ, పిల్లలను బాలల సంఘంలోనూ ఎస్ఎఫ్ఐలోనూ పాల్గొనే విధంగా ప్రోత్సహించారన్నారు. సిపిఎం ఎర్ర జెండా వారి కుటుంబానికి అన్నివేళలా అండగా వుంటుందన్నారు.
ఆరిలోవ ప్రాంతంలో పేదలకు ఇళ్లు, ఇతర సమస్యల పరిష్కారానికి సిపిఎం విశేషంగా పోరాడిందని,నీ

సంస్మరణ సభలో మాట్లాడుతున్న కుమార్

ఉద్యమంతో తన కుటుంబంతో సహా తవిటినాయుడు పాల్గొన్నారని కొనియాడారు.కాలనీ అధ్యక్షులు డి.నాగరాజు అధ్యక్షత వహించిన సంస్మరణసభలో సిపిఎం ఆరిలోవ జోన్ కార్యదర్శి వి.నరేంద్రకుమార్, సిఐటియు జోన్ అధ్యక్షులు పి. శంకరరావు, ఐద్వా జోన్ అధ్యక్షులు ఎస్.రంగమ్మ, కాలనీ నాయకులు లక్ష్మినారాయణ ,రమణ, సూర్యనారాయణ, సూరిబాబు,శాంతి, లక్ష్మి, ముత్యాలమ్మ, కుటుంబ సభ్యులు నాయుడు, రాము, పూజిత, లోకేష్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రజానాట్యమండలి కళాకారులు చంటి, భారతి, సత్య, సూర్యనారాయణలు విప్లవ గీతాలు ఆలపించారు.

# జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో 'శశి' విద్యార్థుల ప్రతిభ



దిలీప్‌వెంకట సతీష్ .. వెంకటహర్షవర్ధన్ .. నాగసాయి ... అనిల్ వర్మ

**ప్రజాశక్తి -తగరపువలస** : జాతీయ స్థాయిలో జరిగిన జెఇఇ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో తమ విద్యా సంస్థ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ తెలిపారు. తమ విద్యాసంస్థకు చెందిన ఎస్ దిలీప్ వెంకటసతీష్ 99.94 పర్సంటైల్, జె వెంకట హర్షవర్ధన్ 99.76, సిహెచ్ నాగసాయి నారాయణ 99.74, ఎస్ అనిల్‌వర్మ 99.61, జి దుర్గాప్రసాద్ 99.46, జి జైదీప్ 99.43, సిహెచ్ శ్యామ్ సుందర్ 99.43, పి కుష్వంత్‌సాయిరెడ్డి 99.26, జి.పథ్వితేజ 99.14 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు. 99 పర్సంటైల్ పైన 22 మంది, 97పైన 36 మంది, 96 పైన 45మంది, 95 పైన 53 మంది, 90పైన 105మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాలకృష్ణ, వైస్ చైర్మన్ మేకా నరేంద్రకృష్ణ, అకడమిక్ డైరెక్టర్ మేకా క్రాంతిసుధ , అధ్యాపకులు అభినందించారు.

## సత్తా చాటిన 'ఆకాశ్' విద్యార్థులు

**సీతమ్మధార** : జెఇఇ మెయిన్స్ ఫలితాలలో విశాఖ ఆకాష్‌కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఆకాష్‌కు చెందిన రిషిశేఖర్ తెలుగు రాష్ట్రాల నుంచి 300/300 మార్కులు సాధించి శతశాతం పర్సంటైల్‌తో టాపర్‌గా ఉన్నతంగా నిలిచాడని ఆకాష్ విద్యాసంస్థల రీజినల్ హెడ్స్ ప్రకటించారు. విశాఖ సెంటర్ నుంచి సిద్ధార్థ పటేల్ 99.89 శాతం, సాయి హర్షిత్ 99.63, వెంకట యాసిక్ 99.36, సోమామిశ్రా 99.33, ఎర్ర రెడ్డి చైతన్య 99.81 ఐదుగురు ఆకాష్ విద్యార్థులు 99 శాతానికి పైగా మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారిలో ఉదయ్ తేజ, జి జితిన్యా, గోపిక కూడా ఉన్నారు. వీరిని మంగళవారం ఉదయం ద్వారకానగర్ ఆకాష్ బ్రాంచ్‌లో అకడమిక్ విభాగం ఆధ్వర్యంలో అభినందించి,

ప్రతిభ చూపిన విద్యార్థులకు యాజమాన్యం అభినందన

దుశ్శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆకాష్ బైజుస్ డిప్యూటీ డైరెక్టర్ జామి ఆర్‌విఎస్ నారాయణమూర్తి, సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్, అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వరి ప్రసాద్, బ్రాంచ్ హెడ్ రాజేష్ పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను

# జయప్రదం చేయండి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐద్వా నేతలు

**ప్రజాశక్తి- పెందుర్తి :** ఈనెల 22, 23, 24 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న ఐద్వా అఖిల భారత మహాసభలు విజయవంతం చేయాలని ఐద్వా జోన్ కార్యదర్శి లక్ష్మి పిలుపునిచ్చారు .మంగళవారం విరాట్‌నగర్‌లో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాల పాలనలో మహిళలపై దాడులు పెరిగాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. చట్టాలు చేస్తున్నా వాటిని పటిష్టంగా అమలు చేయకపోవడంతో తీవ్ర నేరాలకు సైతం కఠినశిక్షలు పడకపోవడంతో నేరాల రేటు తగ్గుముఖం పట్టడం లేదన్నారు. మహిళల సంక్షేమం, స్వావలంభన అంటూ ప్రభుత్వ పెద్దలు, నేతల ఊకదంపుడు ఉపన్యాసాలే తప్ప, అమలులో కనీస చిత్తశుద్ధి లేకపోవడం వల్ల మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఐద్వా మహాసభల్లో మహిళల సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిరక్షణకు చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై తీర్మానాలుంటాయన్నారు. పెందుర్తి ప్రాంతాలో ఐద్వా సభ్యత్వ నమోదుకు మంచి స్పందన వస్తోందన్నారు.

# 639 మందికి ఆరోగ్య సురక్ష సేవలు

శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**ప్రజాశక్తి- భీమునిపట్నం** : మండలంలోని రేఖవానిపాలెం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరంలో 639 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారులు బి రవీంధ్రనాయక్, దుర్గా కల్యాణి, వైద్యులు ప్రణీత, భవ్య రోగులకు వివిధ రకాల పరీక్షలు చేశారు. ఎఎన్ఎం, ఆశా వర్కర్లు సేవలు అందజేశారు. మందులు పంపిణీ చేశారు

**డిఎంఅండ్‌హెచ్ఒ సందర్శన**

రేఖవానిపాలెం ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు సందర్శించారు. వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**పద్మనాభం:** మండలంలోని పొట్నూరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. 400 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి- సీతమ్మధార** : జివిఎంసి 45వ వార్డు చిట్టిబాబు కాలనీ, సంతోషిమాత కాలనీ, ,సోనియాగాంధీ నగర్‌లో రూ.1.02కోట్లతో సిసిరోడ్లు, కాలువలు, సెప్టిక్ ట్యాంక్, ఇతర అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ కంపా హనోక్ ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సౌకర్యాల కల్పన, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అనంతరం వార్డులో పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ,ఉమా మహేశ్వరరావు, నాయకులు సన్నీ, నాయుడు, మాతేసు, అనంత, శ్రీను, రెడ్డి, దుర్గారావు, నరసింగరావు, శెట్టి, గ్రామ పెద్దలు, సచివాలయం కన్వీనర్లు, పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల రక్షణకు కదలిరండి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పిలుపు**

**- 16న దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె, ట్రాన్స్‌పోర్టు, గ్రామీణ బంద్‌పై విస్తృత ప్రచారం**

ధర్నాలో మాట్లాడుతున్న జగ్గు నాయుడు

ప్రజాశక్తి-ములగాడ

అశేష త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాల రక్షణకు ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెకు మున్సిపల్ కార్మికులు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం జివిఎంసి 58, 59, 60 వార్డుల మున్సిపల్ కార్మికుల సంయుక్త నిరసన ధర్నాలో మాట్లాడుతూ తాత్కాలిక కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు కె.పెంటారావు, మున్సిపల్ యూనియన్ నాయకులు కె రమణ, బి రాంబాబు, బి సూరిబాబు, ఎన్ ఆదినారాయణ వి రాము, ఎన్ దేవి, వి.బేబి పాల్గొన్నారు.

**ఆరిలోవ**: 16న దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె, ట్రాన్స్‌పోర్టు, గ్రామీణబంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆరిలోవ రవీంద్రనగర్ చివర బస్‌స్టాప్ వద్ద కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. డ్రైవర్లకు శరాఘాతం వంటి హిట్ అండ్ రన్ సెక్షన్ 196 (1ఊ2) చట్టాన్ని తక్షణం రద్దు చేయాలన్నారు. సమ్మెలో భాగంగా 16న ఉదయం 10గంటలకు నగరంలోని సరస్వతి జంక్షన్ వద్ద కార్మిక ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆరిలోవ సిఐటియు నాయకులు వి.నరేంద్రకుమార్, డి.నాగరాజు, జి.లక్ష్మీనారాయణ, రాము, కోటేశ్వరరావు, సత్యనారాయణ, ఆర్.ముత్యాలమ్మ పాల్గొన్నారు.

**మాధవధార** :ఉద్యోగులందరూ కోరుతున్న పాత పెన్షన్ విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెవిఎస్ కుమార్ డిమాండ్ చేశారు. కంచరపాలెం బొట్టా నరసింహారావు భవన్‌లో ఎన్‌సిఇ యూనియన్ గౌరవాధ్యక్షుడు రెడ్డి వెంకటరావు అధ్యక్షతన సమావేశంలో మాట్లాడుతూ అనేక రాజకీయ పార్టీలు ఓపిఎస్‌కు అనుకూలంగా ఉండి, కొన్ని రాష్ట్రాల్లో ఈ విధానం అమలులో ఉన్నప్పటికీ, ఇక్కడ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సాధ్యం కాదని చేతులెత్తేయడం దుర్మార్గమన్నారు. ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జి అరుణ్ కుమార్, పి నాగేశ్వరరావు, జెసిఎం సభ్యులు చింతా చిట్టిరాజు, ఎమ్ఇఎస్‌సిఇ యూనియన్ కార్యదర్శి దీన్ అహ్మద్, ఎస్‌బిసిసిఇ యూనియన్ ప్రధాన కార్యదర్శి రతన్‌రాజు పాల్గొన్నారు.

**గాజువాక** : 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు ఎం రాంబాబు, జివిఎంసి కాంట్రాక్ట్ వర్క్ యూనియన్ నాయకులు గొలగాని అప్పారావు పిలుపునిచ్చారు. మంగళవారం కార్మికులతో సమావేశం నిర్వహించారు.. సమావేశంలో గొల్ల రాము, మీనాక్షి, కుమారి, పెంటయ్య, ఈశ్వరరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్

**విశాఖ కలెక్టరేట్** : సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ డిమాండ్ చేశారు. డిఫెన్స్ కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ రెడ్డి వెంకటరావు అధ్యక్షతన కంచరపాలెం బిఎస్ఆర్ భవనంలో మంగళవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, ఈ నెల 16 న జరుగు సమ్మె సంఘీభావ కార్యక్రమంలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, టిఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, నాయకులు అరుణ్, చిట్టిరాజు, నాగేశ్వరరావు, చిన్నారావు, జగదీష్, రక్షణరంగ ఉద్యోగులు పాల్గొన్నారు.

రవాణా రంగ బంద్‌ను జయప్రదంచేయాలని కోరుతూ ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జి, మోటారు ట్రాన్స్‌పోర్టు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు ఆధ్వర్యాన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజు, దేవరాజు, ఈశ్వరరావు, సురేష్, నాని పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెలో ముఠా కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని విశాఖ జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎం.సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను పూర్ణా మార్కెట్ స్ప్రింగ్ రోడ్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జగదాంబ జోన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, నాయకులు కె.సంతోష్‌కుమార్, ముఠా కళాశీల నాయకులు నాయుడు, శ్రీను, కృష్ణ, పైడిరాజు పాల్గొన్నారు.

**అచ్యుతాపురం** : దేశవ్యాప్తంగా ఈనెల 16న శుక్రవారం తలపెట్టిన రవాణా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము పిలుపునిచ్చారు. అచ్యుతాపురం మండల కేంద్రంలో మంగళవారం దేశవ్యాప్త రవాణా బంద్ ప్రచారాన్ని చేపట్టారు. రహదారులపై మోటార్ వాహనాల డ్రైవర్లతో ర్యాలీ చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డ్రైవర్లకు ప్రమాదకరమైన సెక్షన్ 106ను ప్రవేశపెట్టిందన్నారు. ఆ చట్టం ఆ సెక్షన్ ద్వారా డ్రైవర్లకు రాబోయే కాలంలో పలు సమస్యలు ఎదురవుతాయని చెప్పారు. ఈ ర్యాలీలో సిఐటియూ మండల కన్వీనర్ కె. సోమునాయుడు, ఆటో యూనియన్ నాయకులు చండీ, రాజు, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో ప్రచారం చేస్తున్న సిఐటియు నాయకులు

## ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా త్రినాథ్

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఎల్పీ పురం గ్రామానికి చెందిన తమరాన త్రినాథ్ రెండోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 11న విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు చెప్పారు. గతంలో నాలుగు పర్యాయాలు మండల శాఖ అధ్యక్షుడిగా, రెండు పర్యాయాలు ఉమ్మడి విశాఖ జిల్లా సబ్ కమిటీ సభ్యులుగా, ఒక పర్యాయం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులుగా పనిచేసినట్లు వెల్లడించారు. త్రినాథ్ ఎన్నిక పట్ల ఎపిటిఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవిఎల్ఎన్ ధర్మారావు, ఎస్ దుర్గాప్రసాద్, పాడేరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ జగన్నోహన్, ధనుంజయ, విశాఖ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొటాన శ్రీనివాస్, టి.రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

## భరత్ కుమార్ పరిచయ సమావేశాలు

ప్రజాశక్తి- అనకాపల్లి : వైసిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మంగళవారం నియోజకవర్గంలో పలు పరిచయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తుమ్మపాల గ్రామంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచు పాలకవర్గ సభ్యులతో పరిచయ సమావేశం నిర్వహించారు. గవరపేట వీధిలో మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకొని ఆలయ కమిటీ సభ్యులకు రూ.50 వేలు విరాళాన్ని అందించారు. అనకాపల్లి 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య-రాంబాబు అధ్యక్షతన కార్యకర్తల పరిచయ కార్యక్రమంలో పాల్గొని బూత్ కమిటీల గురించి చర్చించారు. రింగ్ రోడ్డులోని వైసిపి ఆఫీసులో జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పట్టణ నాయకులు, కార్యకర్తలతో బూత్ కమిటీలు ఏర్పాటు గురించి సమావేశమయ్యారు. శ్రీ సత్యనారాయణ స్వామి వారి రథసప్తమి మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ రేడియో దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో పాల్గొన్న కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజల మీద పెరిగిన ప్రభావం దృష్టిలో పెట్టుకుని ఐక్యరాజ్య జనరల్ అసెంబ్లీ ఫిబ్రవరి 13ని ప్రపంచ రేడియో దేనా ప్రకటించిందన్నారు. రేడియో మన జీవితాల మీద చాలా ప్రభావం చూపుతుందన్నారు. పని, వినోదం, విద్య, ఆరోగ్య రక్షణ, వ్యక్తిగత సంబంధాలు, ప్రయాణాలు, ఇంకా ఇతర విషయాల్లో మనమీద రేడియో ప్రభావం ఉంటుందని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, డీన్ డాక్టర్ కె.పార్వతి, విభాగాధిపతి డాక్టర్ పి.పూర్ణ ప్రియ, ప్రాజెక్ట్ ఇంజినీర్ బి.శేషగిరి రావు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మంత్రికి చెరుకు రైతుల సమస్యలు పట్టవా?

ప్రజాశక్తి-అనకాపల్లి : చెరుకు రైతుల సమస్యలు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు పట్టవా? అని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రశ్నించారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశాడన్నారు. టిడిపి హయాంలో వ్యవసాయ రంగానికి 9 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే, ఇప్పుడు వైకాపా ప్రభుత్వం 5గంటలు మాత్రమే ఇస్తుందని ఆరోపించారు. వైఎస్ఆర్ జలకళ పేరుతో ఎన్ని బోర్లు వేయించారో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ మూతపడడం వల్ల రైతులందరూ బెల్లం వైపు వెళ్తున్నారని, ఇప్పుడు కరెంట్ కోతలు వలన బెల్లం రైతులు అయోమయంలో పడ్డారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, సబ్బవరపు గణేష్, కర్రి దుర్గి నాయుడు, గొంతిన చిరంజీవి, జెర్రిపోతుల నూకరాజు, భానుచంద్ర, ఆళ్ల జగన్ పాల్గొన్నారు.

## కనీస వేతనాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి -అనకాపల్లి : జిల్లాలో వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరుతూ జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసీ) నాయకులు మంగళవారం డిపిఒ శిరీష రాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు, ఏఐటియూసీ జిల్లా కన్వీనర్ వైఎన్.భద్రం, రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ జగన్ వాగ్దానం చేసిన విధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి వీరందరికి పర్మినెంట్ చేయాలని కోరారు. అనేక పంచాయతీల్లో బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని కోరారు. చెవిటి నేస్తాలు, ఈశ్వరరావు, పి నాగేంద్ర, ఏ నాగేశ్వరరావు, పి జగ్గారావు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టడానికి సహకరించాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : బాల్య వివాహాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ సహకరించాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారాం అన్నారు. బాల్య వివాహాలు నిలుపుదలలో పోలీసుల పాత్ర, ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ బాలల సంక్షేమ కార్యక్రమాలు, చట్టాలపై జిల్లా చైల్డ్ వెల్ఫేర్ పోలీసు అధికారులు, పోలీసు స్టేషన్ల హౌస్ ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమం జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనంతలక్ష్మి అధ్యక్షతన పట్టణంలోని పోలీసు గెస్ట్ హౌస్‌లో మంగళవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సీతారాం మాట్లాడుతూ 2022 జాతీయ ఆరోగ్య, కుటుంబ సర్వే సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా 223 ర్యాంకు కల్గి, జాతీయ స్థాయిలో 25.4 శాతం సగటు రేటులో ఉన్నట్లు తేలిందన్నారు. బాల్య వివాహాలు వల్ల వారి మానసిక, ఆరోగ్య భద్రతను పూర్తిగా దెబ్బతీస్తాయన్నారు. ఐసిడిఎస్ పిడి కె.అనంత లక్ష్మి మాట్లాడుతూ బాల్యవివాహాలు నిలుపుదలలో అన్ని ప్రభుత్వ శాఖల శ్రమ, కృషి ఒక ఎత్తైతే, ఒక్క పోలీసు శాఖ అధికారుల చొరవ, ధైర్య సాహసాలు మరో ఎత్తని పేర్కొన్నారు. అనకాపల్లి దిశ పోలీసు స్టేషన్ డిఎస్పి ఎం.ఉపేంద్రబాబు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో అన్ని పోలీసు స్టేషన్లలో బాలల స్నేహపూర్వక వాతావరణం కలిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొబేషనరీ అధికారి ఎం.శరత్ బాబు, ఉమ్మడి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, ఎన్‌హెచ్ఎం జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ డాక్టర్ బి.లూసీ కార్డులియా, జిల్లాలోని 33 పోలీసు స్టేషన్ల సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ప్రజాశక్తి- అనకాపల్లి

త్వరలో జరగబోయే 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఈ విషయాలపై రెవెన్యూ, విద్యా, పోలీసు తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఎస్ఎస్‌సి పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు, ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 1 నుండి మార్చి 20వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటలకు వరకు, జరుగుతాయని చెప్పారు. ఓపెన్ స్కూల్ పరీక్షలు, ఏపీపీఎస్సీ పరీక్షలు కూడా జరుగుతాయన్నారు. వివిధ శాఖల సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఈ పరీక్షలన్నీ ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్తు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులన్నీ పూర్తిగా ఉండాలన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి వెళ్లే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సెల్ ఫోన్ ఇతర ఎలక్ట్రికల్ డిజిటల్ స్మార్ట్ పరికరాలు పరీక్ష హాల్లోనికి అనుమతించ రాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్, గ్లూకోస్ వంటివి అందుబాటులో ఉంచాలని సూచించారు. రెవిన్యూ పోలీస్ విద్యాశాఖ అధికారులతో స్క్వాడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో వెంకట లక్ష్మమ్మ, ఆర్ఐఓఓ బి.సుజాత, డిఆర్ఓ బి దయానిధి, అనకాపల్లి డి.ఎస్.పి సుబ్బరాజు, డిప్యూటీ డిఇఒ రవిబాబు, డిఇసి మెంబర్లు ఎం శ్రీనివాసరావు పి శిరీష రాణి, పివిఎస్ మూర్తి జిల్లా బల్క్ మెంబర్ ఎం.మోహన్‌రావు పోస్టల్ సూపరింటెండెంట్ సంజయ్ కుమార్ పండా, ఆర్‌టిసి మేనేజర్ కే.ఎస్. నారాయణ. ఎస్‌టిఓ పి రాజేష్, టెలిఫోన్స్ జెటి ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు చేసిన 60 రోజుల్లో సమస్య పరిష్కారం

మాట్లాడుతున్న చైర్మన్ సత్యనారాయణ

ప్రజాశక్తి-అచ్యుతాపురం : విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఫిర్యాదు చేసిన 60 రోజులలో ఆ సమస్యలను పరిష్కరిస్తామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థాన చైర్మన్, జిల్లా విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అన్నారు. అచ్యుతాపురం విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలోనూ, ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతోనూ మంగళవారం ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యుత్తు పంపిణీ సంస్థ అందించే సేవలకు నిర్ణీత కాల పరిమితి ఉందని, దానికి విరుద్ధంగా సిబ్బంది సమస్య పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తే న్యాయస్థానం దృష్టికి తీసుకురావాలని కోరారు. ముందుగా దగ్గరలో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్‌కి విన్నవించాలని, అక్కడ సమస్య పరిష్కారం కాకుంటే నేరుగా చైర్మన్, సిజిఆర్ఎఫ్, ఏపిఈపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం, పి అండ్ టి కాలనీ సీతమ్మధార, విశాఖపట్నం అన్న అడ్రస్‌కు లిఖితపూర్వకంగా తెలుగు లేదా ఇంగ్లీషులో రాసిన ఫిర్యాదును పంపించాలని కోరారు. ఫిర్యాదు చేసిన 60 రోజులలో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. దీనికి న్యాయస్థానానికిగాని, లాయర్లకుగాని రుసుములు చెల్లించవనసరం లేదన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని తమ తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలన్నారు. విద్యుత్ సమస్య ఉంటే నేరుగా 1912 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం మెంబర్ వి.శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఇఇ కె.రాజశేఖర్, డిఇటి వి.సాయిబాబా, అచ్యుతాపురం సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్, అచ్యుతాపురం, కొండకర్ల, రాంబిల్లి విద్యుత్ ఏఈఈలు బి.కృష్ణ, సిహెచ్ భాను ప్రకాష్, సిహెచ్ రిషికేష్, ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల వ్యవస్థాపకులు ధరిమిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న జనసేన నేత రాజు తదితరులు

## సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

ప్రజాశక్తి-చోడవరం : నియోజకవర్గ సమస్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పివిఎస్ఎన్.రాజు అన్నారు. మంగళవారం చోడవరంలో సీతారామ కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. టిడిపి జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే టన్ను చెరుకు రూ.3,500 చెల్లిస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించడం, వంతెనల నిర్మాణం, సాగునీటి వసతుల కల్పన, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విషయంలో శ్రద్ధ వహిస్తామన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఆయన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు, అల్లం రామ అప్పారావు, నరవ సరోజిని, కర్రి రమేష్, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని మునగపాక, తిమ్మరాజుపేట, అరబుప్పాలెం గ్రామాలకు చెందిన పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి జరిగిన సమావేశంలో పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి సుందరపు విజయ్‌కుమార్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు టెక్కలి పరశురాం, కె.చంద్రమోహన్, ఏవి సత్యనారాయణ, ఆడారి శ్రీకాంత్, పాలిపిని రాము, ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాసరావు, ఎల్లపు సంతోష్ కుమార్, సూరిశెట్టి అప్పలనాయుడు, సరోజిని, దొడ్డి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలోని చింతపాక గ్రామంలోని రూ.1.50 కోట్లతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను, ఆర్బికె కేంద్రాలను, వైయస్సార్ విలేజ్ క్లినిక్ కేంద్రాలను ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంగళవారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ధర్మశ్రీ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా నాణ్యమైన వైద్యం, మందులు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో 303 మందికి వైద్యాధికారులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొండా రాంబాబు, ఎంపిపి దాకవరపు నాగేశ్వరిదేవి, వైసిపి మండల అధ్యక్షులు జోగా కొండబాబు, కోరుకొండ అప్పలనాయుడు, ఎంపిడిఓ వెంకటాచార్య, స్థానిక సర్పంచ్ గొలజాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం, తీడ గ్రామంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై నుండి పడి కాలు విరిగి మంచాన పడిన లగుడు వరహాలబాబు కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతుందని తెలుసుకొని టిడిపి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ మంగళవారం వారి కుటుంబానికి రూ.3వేలు ఆర్థిక సహాయం అందశారు. ఇక నుండి ప్రతి నెలా రూ.3వేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సహాయానికి బాధితుని కుటుంబం రత్నాకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కూండ్రపు అక్కునాయుడు, చిరికి సత్యనారాయణ, దుంగల శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి నేత దాడి రత్నాకర్

# వైసిపి పాలనలో సుగర్ ఫ్యాక్టరీల మూత

చెరుకు కాటా వద్ద నిరసన తెలుపుతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి- దేవరాపల్లి : వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని సుగర్ ఫ్యాక్టరీలన్నీ మూతపడుతున్నాయని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పివిజి.కుమార్ ఆరోపించారు. మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో మంగళవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాదయాత్ర చేపట్టారు. బోయిలకింతాడ చెరుకు కాటా వద్ద పార్టీ నాయకులతో కలిసి బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో చెరుకు రైతుకు సకాలంలో పేమెంట్ జరిగేదని, ఇప్పుడు నెలలు తరబడి పేమెంట్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. చెరుకు రైతుకు మద్దతు ధర రూ.3000 ఇస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీని జగన్ నిలబెట్టుకోలేదన్నారు. టిడిపి హయాంలో మంజూరైన బ్రిడ్జిని కూడా పూర్తి చేయలేదన్నారు. అనంతరం ఈ పాదయాత్ర తిమిరం, వాకపల్లి, వెంకటరాజపురం, తెలుగుపూడి, గరిసింగి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ సూర్యనారాయణ, శరకాల సూర్యనారాయణ, నాయకులు పోతల పాత్రుడునాయుడు, బండారు రామారావు కొప్పాక కాసుబాబు, కోమారా బాబురావు, కిమిడి నాగేశ్వరరావు, డిడి నాయుడు, గొర్రిపోటు నరసింహమూర్తి, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న సర్పంచ్ గంగప్పలనాయుడు

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -మునగపాక : మండలంలోని మూలపేట గ్రామంలో రూ.5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పంచాయితీని మోడ్రన్ పంచాయతీగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాము, వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ, ఆడారి సన్యాసినాయుడు, కాండ్రేగుల శ్రీనివాసరావు, మొల్లేటి గోవిందరావు, కాండ్రేగుల నాని, ఎల్లపు హైమావతి, గ్రామ పెద్దలు భీశెట్టి పైడికొండ, సరగడం భాస్కరరావు, కాండ్రేగుల కేశవ, ఎల్లపు రాజేశ్వరరావు, ఎల్లపు నాయుడు, భీశెట్టి సాంబశివ, బొడ్డేడ ఆదికుమార్, మొల్లేటి పరమేష్, కాండ్రేగుల ఈశ్వరరావు, ఆడారి మోహన్‌రావు, భీశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేరు కాలువల అభివృద్ధి ఎప్పుడు చేస్తారు?

ప్రజాశక్తి-దేవరాపల్లి

మాడుగుల నియోజకవర్గంలోని పెద్దేరు రిజర్వాయర్ పరిధిలోని కాలువలను ఎప్పుడు అభివృద్ధి చేస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పెద్దేరు ఎడమ కాలువను రూ.84.4 కోట్లతో అభివృద్ధి చేస్తామని, రూ.9.50 కోట్లతో కుడి కాలువ, ఎల్‌వ ద్వారా ఎల్.గంగవరం ఒండ్రువీధి, ఎల్.క్రిష్ణపురం, గడబవీధి, పాత గవరవరం, కాకంకోట, కొండ్లపాడు, కొండవీధి గిరిజన గ్రామాలకు అసంపూర్తిగా నిలిచిపోయి కాలువ పనులు పూర్తిచేసి సాగునీరు అందిస్తామని చెప్పి జీవోలు తీసుకొచ్చారని తెలిపారు. పది నెలలైనా నేటికీ ఎందుకు పనులు ప్రారంభించలేదని ప్రశ్నించారు. సకాలంలో పనులు జరిగి ఉండి ఉంటే ఈ ఏడాది తీవ్ర వర్షాభావ నేపథ్యంలోనూ రావికమతం మండలంలోని 16 గ్రామాల్లో 4,11,012 ఎకరాలకు సాగునీరు అంది ఉండేదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని కుంటి సాకులు చెబుతూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. పెద్దేరు ఆధునీకరణకు ప్రభుత్వం తెచ్చిన జిఓ నెంబరు 120కి విలువ ఉందా? లేదా? ఉంటే పనులు ప్రారంభిస్తారో రైతులకు సమాధానం చెప్పాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే అనితను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - కశింకోట : మాజీ ఎమ్మెల్యే, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితను మంగళవారం టిడిపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ శ్రీనివాసరావు, టిడిపి అచ్చర్ల, తాళ్లపాలెం గ్రామ కమిటీల అధ్యక్షులు నైనము శెట్టి రమణారావు, వుల్లింగల రమేష్ పాల్గొన్నారు.

## చెరుకు లోడింగ్ పనుల నిలిపివేత

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట చెరుకు కాటా వద్దకు 40 రోజులుగా చెరుకు లోడింగ్ చేసిన కూలీలకు లోడింగ్ చార్జీలను సంబంధిత కాంట్రాక్టర్ చెల్లించకపోవడంతో మంగళవారం కూలీలు పనులు నిలిపివేశారు. దీంతో రైతులు సరఫరా చేసిన వందలాది టన్నుల చెరుకు కాటా వద్దే నిలిచిపోయింది. బుచ్చయ్యపేట చెరుకు కాటాను ఏడాది జనవరి ఒకటో తేదీన ప్రారంభించారు. రెండు బ్యాచ్‌లుగా చెరుకు లోడ్ చేస్తూ ఉంటారు. ఈ కాటా నుండి గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి చెరకు రవాణా చేయడానికి లోడింగ్, రవాణాకు సంబంధించిన కాంట్రాక్టర్ ఒక్కో టన్ను లోడింగ్‌కు రూ.118 చొప్పున కూలీలకు చెల్లించడానికి నిర్ణయించారు. 40 రోజులుగా ఈ చెరుకు కాటా నుండి సుమారు 5 వేల టన్నులకు పైగా చెరుకును కూలీలు లారీలపై లోడింగ్ చేశారు. కాని దీనికి సంబంధించి ఒక్క రూపాయి కూడా కూలీలకు చెల్లించలేదు. దీంతో వారు పనులు నిలిపివేయడంతో సమీప గ్రామాల నుండి వచ్చిన వందలాది టన్నుల చెరుకు కాటాలో నిలిచిపోయింది. ఎండలు తీవ్రంగా కాస్తుండడంతో రైతులు సరఫరా చేసిన చెరుకు ఎండిపోతోంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## విద్యార్థులకు లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహీంద్రా రైజ్ వారి సహకారంతో నానహి కాళీ సంస్థలో వున్న బాలికలకు పాఠశాల హెచ్ఎం ఎంఆర్‌వి అప్పారావు చేతులు మీదగా మంగళవారం బ్యాగ్, పుస్తకాలు, పెన్స్, పౌచ్, కలర్ పెన్సిల్స్, రైన్ కోట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ అసోసియేట్ టీచర్స్ డి.దుర్గా భవాని, పి.మాధురి, కె.స్వాతి, ఉపాధ్యాయులు ఆచంట రవి, ఆనంద్, బుజ్జి, అప్పారావు, కె.అప్పారావు, ఎన్‌జెవి.ప్రసాద్, వార్డెన్ నారాయణ రావు పాల్గొన్నారు.

## డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : డ్రైవర్ల అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అచ్యుతాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బుచ్చిరాజు అన్నారు. బ్రాండిక్స్ ఆవరణలోనూ, అచ్యుతాపురం ఎస్‌కెఆర్ ఫంక్షన్ హాల్‌లోనూ ట్రాఫిక్ నిబంధనలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ఈ సదస్సులో ఎస్సై నారాయణరావు, ఆటో యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## రావలమ్మ తల్లి గుడికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని కింతాడ పరిసర 14 గ్రామాల గ్రామ దేవత రావలమ్మ తల్లి గుడికి ఒక భక్తుడు లక్ష రూపాయలు విరాళం అందించాడు. స్థానిక షిరిడి సాయి దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త, స్థానిక విలేకరి వేగి రామారావు ఈ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఆలయానికి విరాళం అందించిన దాతను పలువురు భక్తులు అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు అక్కన్నపాత్రుడు, బండారు సూర్యనారాయణ పాత్రుడు, బండారు నారాయణ పాత్రుడు, ఆలయ పూజారి పైల ఈశ్వరరావు పాల్గొన్నారు.

అమ్మవారికి పూజ చేస్తున్న దృశ్యం

# డిఎస్‌సి అప్రెంటీస్ జిఓ కాపీలు దగ్ధం

నర్సీపట్నంలో దగ్ధం చేస్తున్న యుటిఎఫ్ నేతలు

**ప్రజాశక్తి -నక్కపల్లి:**డిఎస్‌సిలో అప్రెంటిస్ విధానాన్ని పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో కాపీలను యుటిఎఫ్ యూనియన్ నాయకులు దగ్ధం చేశారు. నక్కపల్లిలో మంగళవారం అప్రెంటిస్ విధానంపై ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయ సంఘ నేతలు పాల్గొన్నారు.

**నర్సీపట్నం టౌన్:** ప్రభుత్వం డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో అప్రెంటిస్ విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ యూటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జీవో ప్రతులను మంటల్లో దగ్ధం చేసారు. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షురాలు పి.గాయత్రి మాట్లాడుతూ, అనేక పోరాటాలతో గత ప్రభుత్వాలు రద్దు చేసిన ఈ విధానాన్ని మళ్లీ ఇప్పుడు తీసుకురావడం దారుణమన్నారు. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రెంటిస్ విధాన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చిట్టియ్య, సాంబమూర్తి, శోభన్, సంతోష్ పాల్గొన్నారు.

**అనకాపల్లి:**రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియ డీఎస్సీ నోటిఫికేషన్‌లో అప్రెంటిస్ విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం స్థానిక సిఐటియు ఆఫీసు వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి మాట్లాడుతూ సుదీర్ఘకాలం పోరాట ఫలితంగా అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయగా, మళ్లీ వైసిపి ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో అప్రెంటిస్ విధానాన్ని పునరుద్ధరించడం అన్యాయమన్నారు. అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేస్తూ కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు జికెఆర్ స్వామి, అలవేలు,బాబూరావు, రాజునాయుడు, దేముడు నాయుడు, సతీష్, శ్రీను, ఎం.వి. అప్పారావు,సలీం తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో దగ్ధం చేస్తున్న యుటిఎఫ్ నేతలు

**అచ్యుతాపురం:** అప్రెంటిస్ విధానాన్ని పునరుద్ధరణనకు నిరసనగా మంగళవారం అచ్యుతాపురం మండల విద్యా కార్యాలయం ఆవరణలో జీవో కాపీలను యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయ ప్రతినిధులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం నానాజీ, కె సుభాషిని దేవి, జివిఎస్ ప్రకాష్, సూర్య లక్ష్మి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ శంఖారావం సభలను జయప్రదం చేయండి

**ప్రజాశక్తి -గోపాలపట్నం :**గోపాలపట్నం పెట్రోల్ బంకు సమీపంలోని ఓ ప్రైవేటు స్థలంలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొనే శంఖారావం సభ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ఈనెల 19న గోపాలపట్నంలో లోకేష్ శంఖారావం సభను నిర్వహిస్తున్నామన్నారు.

**భీమునిపట్నం :**భీమిలి నియోజకవర్గంలో టిడిపి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 17న నిర్వహించ తలపెట్టిన లోకేష్ శంఖారావం సభను జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతూ, ముంగిట్లోనే ఎన్నికలు ఉన్నందున ప్రతిఒక్కరూ పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలోపార్టీ నాయకులు డిఎవిఎస్ రాజు, గంటా నూకరాజు, పాసి నరసింగరావు, పతివాడ రాంబాబు, జోగ సన్యాసిరావు, వానపల్లి సత్య, సదానంద, వెంకటేష్ పాల్గొన్నారు

**కోటవురట్ల:**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న శంఖారావం యాత్రను ఈనెల 21న విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీనాయుడు, టిడిపి మండల అధ్యక్షులు జానకి శ్రీను, వినోద్ రాజు, తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, సుంకర బాబ్జి పాల్గొన్నారు.

కోటవురట్లలో సభస్థలాన్ని పరిశీలిస్తున్న అనిత

తాండవను పరిశీలిస్తున్న నాయకులు

## 17న శాంతియుత నిరసన

**ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:**జిల్లాలోని ప్రధాన రిజర్వాయర్ తాండవ జలాశయ ప్రధాన గేట్ల మరమ్మత్తులు చేపట్టాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం తాండవ జలాశయాన్ని సందర్శించి గేట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో ఇటీవల వర్షాభావ పరిస్థితుల్లో సుమారు 28వేల ఎకరాల వరకు పంట పొట్ట దశలో ఎండిపోయిందన్నారు. స్థానిక శాసనసభ్యులు గేట్ల మరమ్మత్తుపై దృష్టి సారించకపోవడం దారుణమన్నారు. ఈ సమస్యలపై ఈ నెల 17న నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద శాంతియుత నిరసన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మండల సంయుక్త కార్యదర్శి మంకు కృష్ణకుమార్, మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్‌ఒల సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి- చీడికాడ:**వీఆర్వోల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని విఆర్వో సంఘం జిల్లా అధ్యక్షులు సబ్బవరం త్రినాథ్ రామకాసు తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులకు కొత్త డైరీలు, క్యాలెండర్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విఆర్వోలు కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. వీఆర్వోలు ఎదుర్కొం టున్న సమస్యలను సత్వరమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి జిల్లా సంఘం బాధ్యత తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరామయ్య, జిల్లా కోశాధికారి కోడూరు గౌరీ శంకర్, డివిజన్ అధ్యక్షులు గణేష్, సత్తిబాబు, చీడికాడ మండల అధ్యక్ష కార్యదర్శులు మోది నాయుడు, శ్రీనివాసు, డివిజన్ కమిటీ సభ్యుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

డైరీలు, క్యాలండర్లను అందజేస్తున్న రామకాజు

# జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

**ప్రజాశక్తి -రావికమతం:** జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరంతో ప్రజలకు ఎంతో మేలు కలిగిస్తుందని స్థానిక పిహెచ్‌సి వైద్యులు దుర్గాప్రసాద్ తెలిపారు. మండలంలోని చినపాచిల గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, 436 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు .గతంలో ఇటువంటి వైద్య శిబిరాలు గ్రామస్థాయిలో ఎన్నడు జరగలేదని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ సత్యనారాయణ, మూర్తి, అశోక్, కుమార్, పలువురు పాల్గొన్నారు.

పరీక్షిస్తున్న వైద్యులు

పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్, మాజీ ఎంపిపి

## రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాశక్తి - మాడుగుల:** మాడుగుల అభివృద్ధిలో భాగంగా ఏడు కోట్ల నలబై లక్షలతో తారు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. మాడుగుల మోదమాంబ కాలనీ శివారు నుండి గొట్టివాడ రోడ్డు వరకు కలుపుతూ తారు రోడ్డు నిర్మాణం పనులను మంగళవారం మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, మాజీ ఎంపీపీ రామధర్మజ చేతుల మీదుగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు నిధులతో తాచేరు కాలువపై వంతెన నిర్మించి, మాడుగుల నుండి గొట్టివాడ రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఇది మాడుగుల అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందని సర్పంచ్ కళావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ జవ్వాది వరహాలు, వైయస్సార్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాస్, వైయస్సార్ నాయకుడు సయ్యపు రెడ్డి సత్తిబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థులు, నాయకులు

## హైస్కూల్‌లో ఉత్సాహంగా ఫేర్‌వెల్

**ప్రజాశక్తి- చీడికాడ :**మండలం తురువోలు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఫేర్‌వెల్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ టీఎన్ఎస్ ఎఫ్ సభ్యుడు పాత్రిన సురేష్ పాల్గొని విద్యార్థులకు తన వంతు సాయంగా పరీక్షల సమయంలో ఉపయోగపడే మెటీరియల్‌కు 10వ తరగతి విద్యార్థులకు అందించారు. స్కూల్ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహానికి 15000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌ఓ

## పక్కాగా ఓటర్ల జాబితా

**నియోజకవర్గం ఆర్‌ఓ గీతాంజలి**

**ప్రజాశక్తి -నక్కపల్లి:**పక్కాగా ఓటరు జాబితా ఉండే విధంగా చూడాలని పాయకరావుపేట నియోజకవర్గం ఆర్‌ఓ గీతాంజలి సూచించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలపై చర్చించారు. రాజకీయ పార్టీల నేతలు ఓటరు జాబితాను క్షుణంగా పరిశీలించి తప్పిదాలు లేకుండా చూడాలన్నారు. మార్పులు, చేర్పులు ఏమైనా ఉంటే సరి చేయాలని సూచించారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా చేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తహసీల్దార్ లు శ్రీకాంత్, వెంకటరమణ, సూర్యనారాయణ, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రభుత్వ ఉద్యోగుల నిరసన

## ఎపి జెఎసి జిల్లా చైర్మన్ ఈశ్వరరావు

మాట్లాడుతున్న ఎపి జెఎసి జిల్లా చైర్మన్ ఈశ్వరరావు

**ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ :** ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో ఎపి జెఎసి రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు, ముందుగా ప్రకటించిన విధంగా ప్రభుత్వ ఉద్యోగులంతా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు జెఎసి జిల్లా చైర్మన్, ఎపి ఎన్జీజీవోస్ జిల్లా అధ్యక్షుడు కె.ఈశ్వరరావు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని ఎన్జీవోస్ హోమ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దశలవారి నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాలు కలెక్టరేట్ వద్ద నిరసనలు తెలిపి సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని చెప్పారు. భోజన విరామ సమయంలో ఈ నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. 16న పాఠశాలల వద్ద నిరసన ప్రదర్శనలు, 17న ర్యాలీలు, ధర్నాలు, 20న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. 21 నుంచి 24వ తేదీ వరకు రాష్ట్ర నాయకులు జిల్లాల పర్యటనలు నిర్వహిస్తారని తెలిపారు. 27న చలో విజయవాడ ఉంటుందని, దీనికి పెద్ద ఎత్తున ఉద్యోగులను సమీకరిస్తున్నట్లు చెప్పారు. అప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోతే సమ్మెకు సిద్ధంగా ఉన్నామన్నారు. మీడియా సమావేశంలో ఎపి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఎన్ఎంయు జోనల్ కార్యదర్శి ఎంవిఆర్ మూర్తి, పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.సత్తిబాబు, ఇరిగేషన్ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అప్పలరాజు, పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా కోశాధికారి పి.గోపాలకృష్ణ, ఎపిటిఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, జిల్లా జెఎసి కన్వీనర్ ఆర్.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతుల నిరసన

మాట్లాడుతున్న బాధితులు

**ప్రజాశక్తి -కొత్తకోట:** బుచ్చయ్యపేట మండలంలో ఓ వైసిపి నాయకుని అండదండలతో పాటు స్థానిక పోలీసుల సహకారం తో తమ భూమిని కాజేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని రావికమతం మండలం తట్టబంద శివారు బూరుగుపాలెం గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబం భూమి వద్ద నిరసన చేపట్టారు. స్థానిక విలేకరులతో మంగళవారం బాధితులు మాట్లాడుతూ, బూరుగుపాలెం గ్రామ సమీపంలోని సర్వే నెంబరు 63/4 లో సుమారు 0.62 సెంట్లు భూమి తమ కుటుంబం సాగులోనే ఉందన్నారు. విశాఖ కూర్మన్నపాలెంకు చెందిన ఓ కుటుంబ సభ్యులు ఈ భూమి తమదంటూ గత నెల రోజులుగా భూమి సరిహద్దులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబం నమ్మి రామనాయుడు, కొండమ్మ, కొండతల్లి ఇతర కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూ సమస్య ప్రస్తుతం చోడవరం కోర్టులో కేసు నడుస్తోందన్నారు. వైసీపీ నాయకుని ప్రోత్సా హం తో సాదు రెడ్డి కుటుంబం ఈ నెల 2న భూమిని కాజేసేందుకు తమపై దాడులకు తెగ బడ్డారని బాధితులు ఆరోపించారు. దీనిపై ఈ నెల 5న జిల్లా ఎస్పీకి స్పందనలో ఫిర్యాదు చేయగా సిఐ ఇరు వర్గాలను విచారణ చేసారని చెప్పారు. కోర్టులో కేసు ఉన్నప్ప టికీ ఈనెల 13న సాదు రెడ్డి భూమికి సరిహద్దులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఆసరా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

## మహిళల ఆర్థికాభివృద్దే సిఎం లక్ష్యం

### - ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

**ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:** మహిళల ఆర్థికాభివృద్దే సీఎం జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వైయస్సార్ ఆసరా నాల్గో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజక వర్గంలో వైయస్సార్ ఆసరా పథకంలో 55,947 మంది మహిళలకు రూ.159 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మండలంలో 7082 మంది లబ్ధిదారులకు రూ.5.97 కోట్ల రుణాలను మాఫీ చేశారన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ హామీని సిఎం జగన్ నెరవేర్చారన్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా సచివాలయ, వలంటీరీ వ్యవస్థ ఏర్పాటు చేసి నేరుగా సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

### 15న ఆసరా నిధులు విడుదల

**కోటవురట్ల:** 15న వైయస్సార్ ఆసరా నిధులు విడుదల చేస్తారని ఏపీ రమణకుమారి తెలిపారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో డ్వాక్రా మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన వైయస్సార్ ఆసరా నిధుల విడదలకు ఈనెల 15న జరిగే సభకు పాయకరావుపేట వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి కంబాల జోగులు హాజరు కానునట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. మండల వ్యాప్తంగా 1285 గ్రూపులకు 39 లక్షలు రుణమాఫీ జరగగా, 13491 మంది లబ్ధిదారులు లబ్ధి పొందినట్లు తెలిపారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా పి.శ్రీనివాసులురెడ్డి

**ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ :** బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా పి.శ్రీనివాసులురెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ సిహెచ్‌వి.రమణ, సహాయ కార్యనిర్వహణాధికారి టి.తిరుమలేశ్వరరావు, సహాయ ఇంజినీర్ కెవిఎస్ఎన్.మూర్తి, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌పై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి

## టిడిపి మాజీ మంత్రి బండారు

మాట్లాడుతున్న బండారు

**ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ :** విశాఖ నగరంలో వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు, ప్రైవేట్ వ్యక్తుల భూములను అధికార వైసిపి నాయకులు కబ్జా చేయడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జునపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి డిమాండ్‌చేశారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కలెక్టర్‌గా మల్లికార్జున విశాఖ జిల్లాకు వచ్చి మూడేళ్లు కావస్తుందన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈసరికే రాష్ట్రంలో అనేకమంది ఐఎఎస్ ఐపిఎస్ వంటి అధికారులను బదిలీ చేశారని గుర్తుచేశారు. విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా వచ్చిన నిజాయితీపరుడైన విశ్వనాథన్‌ను రెండేళ్లు కాకుండానే బదిలీ చేశారని, కలెక్టర్ మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వానికి తొత్తుగా వ్యవరిస్తున్నందున ఆయనను బదిలీ చేయలేదని ఆరోపించారు. కలెక్టర్ హయాంలో అనేక భూ కుంభకోణాలు జరిగాయన్నారు. వాటి గూర్చి లిఖితపూర్వకంగా ఎన్ని ఫిర్యాదులు చేసినా ఒక్క దానిపై కూడా చర్యలు తీసుకోలేదన్నారు. విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డితో చేతులు కలపటమే ఇందుకు కారణం అన్నారు. పెందుర్తి మండలం మదపాకలోని ఎస్‌సిలకు చెందిన భూములను అక్రమంగా లాక్కున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా రిజిస్ట్రేషన్ కోసం ఒత్తిడి తెచ్చారన్నారు. బాధితులు కోర్టుకు వెళితే తహశీల్దార్‌ను బదిలీ చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. జెర్రిపోతులపాలెం భూ సమస్యపై కలెక్టర్ ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. కలెక్టర్ హయాంలో దసపల్లా, హయగ్రీవ వగైరా భూములు బదిలీ జరిగాయని ఆరోపించారు. రుషికొండ అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఇటువంటి కలెక్టర్ ఉంటే ఎన్నికలు సజావుగా ఎలా జరుగుతాయో ఎన్నికల కమిషన్ ఆలోచించాలన్నారు.

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలు ఉన్నాయని, సవరించిన జాబితాలో లోపాలు కొనసాగాయని ఆరోపించారు. వీటిపై తాను, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, బిజెపి మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఫిర్యాదులు చేసినా కలెక్టర్ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని తెలిపారు.

పరిశీలిస్తున్న తహశీల్దార్

## పోలింగ్ కేంద్రాల్లో తనిఖీలు

**ప్రజాశక్తి-మాకవరపాలెం**
ఎన్నికల నేపథ్యంలో మాకవరపాలెం మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ మురళీమోహన్‌రావు మంగళవారం పరిశీలించారు. వజ్రగడ, కొండల అగ్రహారంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న తాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ఆరా తీశారు. అలాగే వికలాంగ ఓటర్లు కేంద్రాలకు వెళ్లేందుకు అవసరమైన ర్యాంప్లను పరిశీలించారు. డీటీ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

. పోస్ట్ కార్డులు చూపుతున్ననేతలు

## యూటిఎఫ్ పోస్టు కార్డు ఉద్యమం

**ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:** సిపిఎస్ రద్దు చేయాలని యూటీఎఫ్ ఆధ్యంలో పోస్టు కార్డు ఉద్యమం పట్టణంలో చేపట్టారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని ఓపిఎస్ పునరుద్ధరించాలని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయ ఆకాంక్షలను తెలియజేస్తూ పోస్ట్ కార్డులను పంపించడం జరుగుతుందని యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు పి.గాయత్రి తెలిపారు. ఇందులో భాగంగా నర్సీపట్నం తహసీల్దార్ కార్యాలయం ముందు పోస్ట్ కార్డులను ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చిట్టియ్య, సాంబమూర్తి, శోభన్, సంతోష్ పాల్గొన్నారు.

# ఉపమాకలో షూటింగ్ సందడి

### చిత్రీకరణను చూసేందుకు తరలి వచ్చిన ప్రేక్షకులు

**ప్రజాశక్తి- నక్కపల్లి:** మండలంలోని ఉపమాకలో మంగళవారం షూటింగ్ సందడి నెలకొంది. హాస్య మూవీస్ బ్యానర్‌పై అల్లరి నరేష్ హీరోగా తెరకెక్కిస్తున్న బచ్చలమల్లి సినిమా షూటింగ్ రెండో షెడ్యూల్ ను ప్రారంభించారు. సినిమా దర్శకుడు బి సుబ్బు ఉపమాక ఆలయ పరిసరాల్లో చిత్రంలోని కొందరి నటీనటులకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించారు. సినిమా షూటింగ్ ను చూసేందుకు ఉపమాక పరిసర గ్రామాల యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామీణ వాతావరణం, తిరునాళ్లకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించారు. హీరో అల్లరి నరేష్ షూటింగ్‌లో పాల్గొంటారని చిత్ర యూనిట్ తెలిపింది. గతంలో సాయిధర్మ తేజ హీరోగా దర్శకుడు సుబ్బు సోలో బతుకే సో బెటర్ సినిమాకు దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే.

సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న యూనిట్ సభ్యులు

### 25న శ్రీకాకుళంలో...

# మానవ హక్కుల కౌన్సిల్ ఉత్తరాంధ్ర సదస్సు

**ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ :** మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యాన ఈ నెల 25న శ్రీకాకుళంలో ఉత్తరాంధ్ర సదస్సు నిర్వహించనున్నట్లు కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ తెలిపారు. కౌన్సిల్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలోని ఉన్న ముఖ్య సభ్యులతో ఏర్పాటుచేస్తున్న ఈ సదస్సులో గ్రామ స్థాయి నుంచి మానవహక్కులకు సంబంధించిన అంశాలపై అవగాహనతో పాటు, జీవించే హక్కు, ఇతర అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సదస్సుకు హాజరయ్యే వారంతా తప్పనిసరిగా గుర్తింపు కార్డులతో హాజరు కావాలన్నారు. త్వరలోనే నిర్వహించే రాష్ట్ర స్థాయి సదస్సు, ఇతర అంశాలపై చర్చిస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యాం ప్రసాద్